PRGI REGD No.: TGTEL/26/A4986

# ప్రభాత కిరణమ్

సత్యానికి వారధి

అమరావతి | సంపుటి : 01 | సంచిక : 028 | బుధవారం | 22-07-2026 | పేజీలు : 08 | వెల: రూ.4/- www.prabhathakiranam.com

Amaravathi | Volume : 01 | Issue : 028 | Wednesday | 22-07-2026 | Pages: 08 | Price : Rs.4/- Circulated to Telangana | Published from Medchal Malkajgiri



## ఏపీకి యూఏఈ పెట్టుబడి బూస్ట్

» ₹100 కోట్ల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

» చిత్తూరులో ఫుడ్ క్లస్టర్‌కు కీలక ఒప్పందం

ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ ఆహార ప్రాసెసింగ్ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్... యూఏఈతో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం... ఎంఓయూ కుదుర్చుకుంది. అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు, యూఏఈ ఫుడ్ క్లస్టర్ ప్రతినిధులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఆహార ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు, ఎగుమతులు వేగం పుంజుకోనున్నాయి.

**• చిత్తూరుకు ₹100 కోట్ల ప్రాజెక్టు**

ఈ ఒప్పందంలో తొలి పెట్టుబడిగా దుబాయ్‌కు చెందిన ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ₹100 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్‌లో తయారయ్యే ఆహార ఉత్పత్తులను ప్రపంచంలోని 25 దేశాలకు ఎగుమతి చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను తన అంతర్జాతీయ ఎగుమతి కేంద్రంగా వినియోగించనున్నట్లు వెల్లడించింది. (వివరాలు 2లో..)

## నేడు పొగాకు రైతులతో జగన్ భేటీ

**ధరలు, మార్కెటింగ్, సమస్యలపై గళం**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పొగాకు రైతులతో సమావేశం కానున్నారు. పొగాకు పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, మార్కెటింగ్ సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. రైతుల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలు సేకరించనున్నట్లు పార్టీ తెలిపింది. (వివరాలు 3లో..)



## పంచదార్ల కొండపై రాజకీయ పోరు



◆ అక్రమ మైనింగ్‌పై పోరు బాట

◆ 'చలో పంచదార్ల'తో వైసీపీ నిరసన

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలోని పంచదార్ల ఫణిగిరి కొండపై జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. 'చలో పంచదార్ల' పేరుతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వేలాది బైకులు, వందలాది కార్లతో పార్టీ నేతలు భారీ ర్యాలీ చేపట్టారు. (2లో..)

## రెండో విడత

### మంగళగిరిలో 3 వేల మందికి ఇంటి పట్టాలు



◆ వెయ్యి కోట్ల ఆస్తికి యాజమాన్య హక్కులు

◆ మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేశ్

ఎన్నికల హామీని అమలు చేస్తూ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గంలో మరో కీలక నిర్ణయం అమలు చేశారు. మన ఇళ్లు.. మన లోకేశ్ కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన సభలో మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన సుమారు 3 వేల మంది పేదలకు శాశ్వత ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. మొదటి విడతలో ఇప్పటికే 3 వేల మందికి పట్టాలు అందించగా, ఇప్పుడు రెండో విడతలో మరో 3 వేల కుటుంబాలకు యాజమాన్య హక్కులు కల్పించారు. ఈ పట్టాల ద్వారా సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూమిపై లబ్ధిదారులకు చట్టబద్ధ హక్కులు లభించనున్నాయి. (2లో..)



## రాజంపేట టీడీపీలో రచ్చ

• హైకమాండ్ వద్దకు పంచాయితీ

• జగన్మోహన్ రాజుపై ఫిర్యాదులు

• ఆయన నాయకత్వంలో పనిచేయం

• స్థానిక ఎన్నికల ముందు కలకలం

రాజంపేట టీడీపీలో అంతర్గత విభేదాలు బహిర్గతమైనట్లు సమాచారం. నియోజకవర్గ ఇన్‌చార్జి జగన్ రాజు వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీ అధిష్ఠానాన్ని ఆశ్రయించినట్లు తెలిసింది. ఆయన నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం కష్టమని ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాజంపేట పరిధిలోని ఆరు మండలాలకు చెందిన సుమారు 200 మంది నాయకులు సమావేశమై తమ అభ్యంతరాలను జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. (2లో..)

2లో..



## రూ.4 కోట్ల భూ కబ్జా కేసు

**తమ్మినేని కుటుంబం పరారీ?**

**పోలీసుల గాలింపు ముమ్మరం**

మాజీ అసెంబ్లీ స్పీకర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం కుటుంబం భూ కబ్జా కేసులో చిక్కుకుంది. రూ.4 కోట్ల విలువైన భూమిని నకిలీ పత్రాల ఆధారంగా అక్రమంగా బదిలీ చేసేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై తమ్మినేని సీతారాం, ఆయన భార్య వాణి, కుమారుడు వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్‌లపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారం శ్రీకాకుళం జిల్లాలో రాజకీయంగా చర్చనీయాంశమైంది.

### క్వాష్ పిటిషన్ కొట్టివేత

**తమ్మినేని కుటుంబానికి హైకోర్టులో షాక్**



## జాతీయ బాధ్యతగా పేపర్ లీక్‌ల నివారణ

**పరీక్షల సంస్కరణకు ప్రధాని మోదీ పిలుపు**

**లీక్‌లపై ఉక్కుపాదం మోపుతామని వెల్లడి**

నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన వేళ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పేపర్ లీక్‌లను అరికట్టడం దేశం మొత్తం బాధ్యత అని స్పష్టం చేశారు. జాతీయ పరీక్షల వ్యవస్థపై ప్రజల్లో పూర్తి నమ్మకం పెంచేలా లోపాలకు తావులేని విధానాన్ని రూపొందించాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. (5లో..)




## విద్యార్థులకు ట్రంప్ వార్నింగ్


▪ సెప్టెంబర్ 15లోగా తిరిగి వెళ్లండి

▪ స్టూడెంట్ వీసాలపై కొత్త నిబంధనలు

▪ ఎఫ్-1, జే-1 వీసాదారులకు సూచన

అమెరికాలో చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థులకు కీలక సూచనలు జారీ అయ్యాయి. విద్యా విరామం కోసం స్వదేశాలకు వచ్చిన ఎఫ్1, జే1 వీసాదారులు సెప్టెంబర్ 15లోగా అమెరికాకు తిరిగి చేరుకోవాలని పలు విశ్వవిద్యాలయాలు సూచించాయి. ఆ తేదీ నుంచి అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖ కొత్త వీసా నిబంధనలను అమలు చేయనుంది. ఈ మార్పులు భారతీయ విద్యార్థులపై కూడా ప్రభావం చూపనున్నాయి. (7లో..)

7లో..



## పార్ట్ టైమ్ జాబ్స్ వద్దు

• కంఫర్ట్ జోన్ వీడితేనే విజయం

• విజయానికి ధైర్యమే పెట్టుబడి

• అమెరికాలో భారత మహిళ సందేశం

## భూ అక్రమాలపై కఠిన చర్యలు

**రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలతో ఊరట**

**ఆర్‌ఎస్‌కేలతో పారదర్శకత: మంత్రి అనగాని**

7లో..



3లో..



## సోషల్ మీడియా ఖాతాల బ్లాక్

**కేంద్ర మంత్రికి వైసీపీ ఫిర్యాదు**


## పొగాకు రైతులకు జీఎస్టీ తగ్గించండి

**ఆర్థిక మంత్రిని కలిసిన టీడీపీ నేతలు**

2లో..



2లో..



## వామ్మో.. కరోనా మళ్లీ వస్తుందా?



## మోదీ ఇంటి ముందుకెళ్లి రాహుల్ పోరాటం

**ఢిల్లీలో ఉత్కంఠ! అరెస్ట్‌తో భగ్గుమన్న రాజకీయం**

ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ముందు ప్రతిపక్షం పోరాటానికి దిగడంతో దేశ రాజధాని ఢిల్లీ మంగళవారం రాజకీయ రణరంగంగా మారింది. "మోదీ రాజీనామా చేయాలి... విద్యార్థులకు న్యాయం జరగాలి" అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, అఖిలేష్ యాదవ్‌తో కలిసి ధర్నాకు కూర్చోవడంతో లోక్ కల్యాణ్ మార్గ్ ఉద్రిక్తతతో ఉక్కిరిబిక్కిరైంది. పరిస్థితి అదుపు తప్పుతుందనే భావించిన పోలీసులు ఒక్కసారిగా రంగంలోకి దిగి నేతలను బలవంతంగా తరలించేందుకు ప్రయత్నించారు. (వివరాలు 3లో..)

## విద్యార్థుల భవిష్యత్తు కాపాడండి

**విద్యా సంస్కరణల బిల్లు తీసుకురండి • పేపర్ లీక్‌లపై ప్రియాంక గాంధీ డిమాండ్**



ప్రధాని నివాసం సమీపంలో జరిగిన నిరసనలో పాల్గొని అదుపులోకి తీసుకున్న తర్వాత విడుదలైన కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో వరుసగా జరుగుతున్న ప్రశ్నపత్రాల లీకులు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని వెంటనే మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. పేపర్ లీక్‌లకు శాశ్వతంగా అడ్డుకట్ట పడేలా కఠిన చట్టాలు తీసుకురావాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచి విద్యార్థుల విశ్వాసాన్ని పునరుద్ధరించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. యువత భవిష్యత్తుతో రాజీ పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.

## మోదీ, షా రాజీనామా చేయాలి

**విద్యార్థులపై లాఠీలు • ప్రధానిపై రాహుల్ తీవ్ర విమర్శలు**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ దాడిని మరింత ఉధృతం చేసింది. విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్ ప్రజాస్వామ్యానికి మచ్చ అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాదు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలిసి ప్రధాని కూడా రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, విద్యార్థుల గొంతును అణచివేయడం దేశానికి మంచిది కాదని హెచ్చరించారు.



6లో..



## యూత్‌తో పెట్టుకుంటే.. ఇత్తడే

◆ ఉప్పొంగిన యువత.. పోరాటంతోనే భవిత

◆ బొద్దింకల పార్లమెంట్ ముట్టడి.. బెడిసికొట్టిన పోలీస్ కట్టడి

◆ అ"ధర్మేంద్రు"డికి అండ.. మోదీ సర్కారుకు గుదిబండ

బొద్దింకలు కాదు... వీధుల్లోకి వచ్చినది యువత కోపం. చేతిలో పుస్తకం ఉండాల్సిన విద్యార్థి చేతిలో నిరసన ప్రతిధ్వనిస్తే.. అది ఒక్క ఉద్యమమే కాదు... వ్యవస్థపై నమ్మకం కూలిపోతోందన్న హెచ్చరిక. ప్రశ్నాపత్రం లీకైతే ఒక పరీక్షే కాదు.. ఒక సంవత్సరం పోతుంది. ఉద్యోగం ఆలస్యమైతే వయసే జారిపోతుంది. చివరకు కలలు వీధుల్లో నినాదాలుగా మారతాయి. ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మార్చ్ అదే ఆవేదనకు అద్దం పట్టింది. లాఠీలు, టియర్ గ్యాస్, అరెస్టులు ఉద్యమాన్ని ఆపవచ్చు. కానీ భవిష్యత్తుపై భయం, అన్యాయంపై ఆగ్రహం, సమాధానాల కోసం ఎదురుచూస్తున్న యువత ప్రశ్నలను మాత్రం ఆపలేవు. ఆ ప్రశ్నలకు సమాధానం దొరికే వరకు ఈ పోరాటం ముగిసేలా కనిపించడం లేదు.

# ఏపీకి యూఏఈ పెట్టుబడి బూస్ట్

- ₹100 కోట్ల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్
- చిత్తూరులో ఫుడ్ క్లస్టర్‌కు కీలక ఒప్పందం



ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ ఆహార ప్రాసెసింగ్ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్... యూఏఈతో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం... ఎంఓయూ కుదుర్చుకుంది. అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు, యూఏఈ ఫుడ్ క్లస్టర్ ప్రతినిధులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఆహార ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు, ఎగుమతులు వేగం పుంజుకోనున్నాయి.

**చిత్తూరుకు ₹100 కోట్ల ప్రాజెక్టు**

ఈ ఒప్పందంలో తొలి పెట్టుబడిగా దుబాయ్‌కు చెందిన ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ₹100 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్‌లో తయారయ్యే ఆహార ఉత్పత్తులను ప్రపంచంలోని 25 దేశాలకు ఎగుమతి చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను తన అంతర్జాతీయ ఎగుమతి కేంద్రంగా వినియోగించనున్నట్లు వెల్లడించింది.

**ఎగుమతులకు కొత్త దారి**

మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన పంటలకు విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసి ప్రపంచ మార్కెట్లకు చేరవేయడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు, ఎగుమతి వ్యవస్థలను బలోపేతం చేయడం ద్వారా రైతులకు మెరుగైన అవకాశాలు లభించనున్నాయి. సముద్ర ఆహారం, పాల ఉత్పత్తులు, పౌల్ట్రీ, పప్పుధాన్యాల ఎగుమతులకూ ఈ ఒప్పందం ఊతమివ్వనుంది.

**రాయలసీమపై ప్రత్యేక దృష్టి**

ఆరు నెలల క్రితం దావోస్‌లో ఇచ్చిన హామీని యూఏఈ అమలు చేయడం సంతోషకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వ్యవసాయం, ఉద్యానవన రంగం దాదాపు 30 శాతం వాటా కలిగి ఉందని గుర్తు చేశారు. రాయలసీమను ఉద్యానవన హబ్‌గా అభివృద్ధి చేసేందుకు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. యూఏఈ ఆర్థిక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తూక్ అల్ మర్రీ, పెట్టుబడులకు అనుకూల విధానాలతో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తోందని ప్రశంసించారు. కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ద్వారా వాణిజ్యం మరింత విస్తరించే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రెండో విడత

## మంగళగిరిలో 3 వేల మందికి ఇంటి పట్టాలు

- వెయ్యి కోట్ల ఆస్తికి యాజమాన్య హక్కులు
- మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేశ్



ఎన్నికల హామీని అమలు చేస్తూ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గంలో మరో కీలక నిర్ణయం అమలు చేశారు. మన ఇళ్లు.. మన లోకేశ్ కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన సభలో మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన సుమారు 3 వేల మంది పేదలకు శాశ్వత ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. మొదటి విడతలో ఇప్పటికే 3 వేల మందికి పట్టాలు అందించగా, ఇప్పుడు రెండో విడతలో మరో 3 వేల కుటుంబాలకు యాజమాన్య హక్కులు కల్పించారు. ఈ పట్టాల ద్వారా సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూమిపై లబ్ధిదారులకు చట్టబద్ధ హక్కులు లభించనున్నాయి.

**హామీ ఇచ్చా... నిలబెట్టుకున్నా**

2019 ఎన్నికల తర్వాత ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న భూములకు చట్టబద్ధ హక్కులు కల్పించాలని ప్రజలు కోరారని లోకేశ్ గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే శాశ్వత పట్టాలు ఇస్తానని ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకున్నానని చెప్పారు. గతంలో భూమిపై హక్కులు లేక ఎప్పుడైనా ఖాళీ చేయిస్తారనే భయంతో జీవించిన కుటుంబాలకు ఇప్పుడు పూర్తి భద్రత లభించిందని తెలిపారు. ఈ పట్టాలతో బ్యాంకు రుణాలు తీసుకునే అవకాశం కూడా కలుగుతుందని వివరించారు.

**మంగళగిరిని నెంబర్ వన్ చేస్తాం**

మంగళగిరి ప్రజలు ఇచ్చిన ఆదరణ తనకు మరింత బాధ్యత పెంచిందని లోకేశ్ అన్నారు. 2019లో ఓటమి తనను మరింత కష్టపడేలా చేసిందని, 2024లో ప్రజలు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీల్లో ఒకదానితో గెలిపించారని చెప్పారు. మంగళగిరిని అన్ని రంగాల్లో నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. భూగర్భ డ్రైనేజీ, 24 గంటల తాగునీటి సరఫరా, పార్కులు, ఆధునిక శ్మశానవాటికలు వంటి అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు.

**సంక్షేమం.. అభివృద్ధి రెండూ లక్ష్యం**

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని లోకేశ్ పేర్కొన్నారు. తల్లికి వందనం, రూ.4 వేల పెన్షన్, అన్న క్యాంటీన్లు, స్త్రీశక్తి వంటి హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమలు తీసుకురావడం ద్వారా యువతకు ఉపాధి కల్పించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. భూ పట్టాల పంపిణీలో పూర్తి పారదర్శకత పాటించామని, అర్హులైన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా ధృవీకరణ చేపట్టిన తర్వాతే పట్టాలు ఇచ్చామని స్పష్టం చేశారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మంగళగిరి అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని లోకేశ్ పునరుద్ఘాటించారు.



# పంచదార్ల కొండపై రాజకీయ పోరు

- అక్రమ మైనింగ్‌పై పోరు బాట
- 'చలో పంచదార్ల'తో వైసీపీ నిరసన

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలోని పంచదార్ల ఫణిగిరి కొండపై జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. 'చలో పంచదార్ల' పేరుతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వేలాది బైకులు, వందలాది కార్లతో పార్టీ నేతలు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం పంచదార్ల కొండలను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్‌నాథ్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

**కూటమి నేతలపై బొత్స ఆరోపణలు**

పంచదార్ల కొండల పరిరక్షణ కోసం ధర్మపోరాటం చేస్తున్నామని బొత్స సత్యనారాయణ ప్రకటించారు. పవిత్ర పుణ్యక్షేత్రాన్ని దోపిడీ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. అక్రమ మైనింగ్‌కు చిన్న వ్యక్తులు కారణం కాదని, అధికార కూటమికి చెందిన ఎంపీ, ఎమ్మెల్యే స్థాయి నాయకులే బాధ్యులని విమర్శించారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని తవ్వకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మైనింగ్ కొనసాగితే మళ్లీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, అవసరమైతే రోడ్డుపై ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు.

**'నో మైనింగ్ జోన్'గా ప్రకటించాలి**

మాజీ మంత్రి కురసాల కన్నబాబు కూడా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పంచదార్లలో జరుగుతున్న తవ్వకాలు పవిత్ర క్షేత్రానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. సంపద సృష్టి పేరుతో కొండలను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఉమా సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ పరిసరాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పంచదార్లను వెంటనే 'నో మైనింగ్ జోన్'గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఉద్యమం కొనసాగిస్తామన్న వైఎస్సార్‌సీపీ**

అక్రమ మైనింగ్ ఆగే వరకు పోరాటం ఆపబోమని వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు. తవ్వకాలపై కేసులు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్త ప్రజా ఉద్యమంగా మారుస్తామని హెచ్చరించారు. లక్షలాది మందితో మరోసారి పంచదార్లకు చేరుకుని పెద్ద ఎత్తున నిరసన చేపడతామని ప్రకటించారు.

## ధర్నా చేస్తా.. తస్మాత్ జాగ్రత్త!

- ప్రొద్దుటూరులో విద్యుత్ సబ్‌స్టేషన్ వ్యవహారం
- ప్రభుత్వానికి సొంత పార్టీ ఎమ్మెల్యే వార్నింగ్



ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో నిర్మాణంలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు నిలిచిపోవడంపై ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణం సుమారు 80 శాతం పూర్తయిన తర్వాత మిగిలిన పనులు నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మిగిలిన 20 శాతం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని పలుమార్లు అధికారులను కోరినా స్పందన లేకపోవడంతో ప్రజా సమస్య పరిష్కారం కోసం తాను ధర్నాకు దిగుతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు జూలై 25 (శనివారం) ఉదయం 10 గంటలకు ప్రొద్దుటూరు తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం పత్రికా ప్రకటనలో తెలిపింది. విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను తక్షణమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి డిమాండ్ చేశారు.

# రాజంపేట టీడీపీలో రచ్చ

- హైకమాండ్ వద్దకు పంచాయితీ
- జగన్మోహన్ రాజుపై ఫిర్యాదులు
- ఆయన నాయకత్వంలో పనిచేయం
- స్థానిక ఎన్నికల ముందు కలకలం



రాజంపేట టీడీపీలో అంతర్గత విభేదాలు బహిర్గతమైనట్లు సమాచారం. నియోజకవర్గ ఇన్‌చార్జి జగన్ రాజు వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీ అధిష్ఠానాన్ని ఆశ్రయించినట్లు తెలిసింది. ఆయన నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం కష్టమని ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాజంపేట పరిధిలోని ఆరు మండలాలకు చెందిన సుమారు 200 మంది నాయకులు సమావేశమై తమ అభ్యంతరాలను జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది.

**వ్యవహారశైలిపై తీవ్ర ఆరోపణలు**

సమావేశంలో పాల్గొన్న నేతలు జగన్ రాజు అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని, పార్టీ నాయకులను అవమానించే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించినట్లు సమాచారం. సోషల్ మీడియా ద్వారా పార్టీకి నష్టం కలిగేలా ఆడియోలు, వీడియోలు ప్రచారం జరిగాయని, దీంతో పార్టీ రెండు వర్గాలుగా విడిపోయిందని పేర్కొన్నట్లు తెలిసింది. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముందుగా జగన్ రాజు పార్టీ నాయకులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని పలువురు నేతలు డిమాండ్ చేసినట్లు సమాచారం.

**ఇసుక సిండికేట్ ఆరోపణలు**

సమావేశంలో ఇసుక సిండికేట్ వ్యవహారం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. సుండుపల్లె ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఇసుక అక్రమాలకు కేంద్రబిందువుగా మారారని, భారీ స్థాయిలో అక్రమ ఆదాయం వస్తోందని కొందరు నేతలు ఆరోపించినట్లు సమాచారం. రాజంపేటలో భూ వ్యవహారాల్లో కూడా జగన్ రాజు అనుచరుల జోక్యంతో ప్రభుత్వానికి నష్టం జరుగుతోందని ఫిర్యాదు చేసినట్లు ప్రచారం సాగుతోంది.

**హైకమాండ్ నిర్ణయంపై ఆసక్తి**

ఈ ఫిర్యాదులపై పార్టీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందనే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజంపేటలో నెలకొన్న విభేదాలను అధిష్ఠానం ఎలా పరిష్కరిస్తుందనే దానిపై పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. కాగా, ఈ ఆరోపణలపై జగన్ రాజు లేదా ఆయన వర్గం నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన వెలువడలేదు.

# రూ.4 కోట్ల భూ కబ్జా కేసు



(మొదటి పేజీ తరువాయి..)

కేసు నమోదైన తర్వాత తమ్మినేని కుటుంబం అందుబాటులో లేకపోవడంతో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. అమదాలవలసలో అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబ సభ్యులు సోమవారం తెల్లవారుజామున అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. తమ మొబైల్ ఫోన్లు ఇంట్లోనే వదిలివెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో వారి ఆచూకీ గుర్తించడం పోలీసులకు సవాల్‌గా మారింది.

**నకిలీ పత్రాల కుట్ర ఆరోపణలు**

జీవించి ఉన్న భూ యజమానిని చనిపోయినట్లు చూపిస్తూ నకిలీ పత్రాలు సృష్టించి, ఒడిశాకు చెందిన మహిళను ఏకైక వారసురాలిగా చూపించి భూమిని అక్రమంగా బదిలీ చేయడానికి కుట్ర జరిగిందని పోలీసులు ఆరోపిస్తున్నారు. ఈ కేసులో మొత్తం 13 మంది నిందితులుగా ఉండగా, ఇప్పటికే ఎనిమిది మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరి కొందరి కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ కేసుతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఇతర భూ లావాదేవీలపై కూడా పోలీసులు దృష్టి సారించారు. తమ్మినేని కుటుంబానికి చెందిన విద్యాసంస్థ ఉద్యోగులు నకిలీ పత్రాలకు సాక్షులుగా సంతకాలు చేసినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. కాగా, ఈ ఆరోపణలపై తమ్మినేని సీతారాం లేదా ఆయన కుటుంబ సభ్యుల నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన వెలువడలేదు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## క్వాష్ పిటిషన్ కొట్టివేత

**తమ్మినేని కుటుంబానికి హైకోర్టులో షాక్**


మాజీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తమపై నమోదైన భూ వ్యవహారానికి సంబంధించిన కేసును రద్దు చేయాలని దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ప్రస్తుతం కేసు దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నందున ఈ దశలో జోక్యం చేసుకోలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది.

**ముందస్తు బెయిల్‌కు అవకాశం**

క్వాష్ పిటిషన్ విచారణ సమయంలో అరెస్టు నుంచి రక్షణ కల్పించేలా స్టే ఇవ్వడం సాధ్యం కాదని హైకోర్టు వెల్లడించింది. అరెస్టు అవుతామనే ఆందోళన ఉంటే నిందితులు ముందస్తు బెయిల్ కోసం ప్రత్యేకంగా పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని సూచించింది. హైకోర్టు తాజా నిర్ణయంతో తమ్మినేని కుటుంబానికి తాత్కాలిక ఊరట లభించకపోగా, కేసు దర్యాప్తును కొనసాగించేందుకు మార్గం సుగమమైంది.

## వామ్మో.. కరోనా

# మళ్లీ వస్తోందా?



**కరోనా పేరు మళ్లీ వినిపిస్తోంది. ఆస్పత్రులు మరోసారి అప్రమత్తమవుతున్నాయి. ఒకప్పుడు ప్రపంచాన్ని గడగడలాడించిన మహమ్మారి జ్ఞాపకాలు ఇంకా చెదరకముందే ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు మళ్లీ నమోదవడం కలకలం రేపుతోంది. కొత్త సబ్ వేరియంట్లు గుర్తించడంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర చర్యలు ప్రారంభించింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేక పడకలు సిద్ధం చేశారు. పరీక్షల కిట్లు, మందులు, రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్లు నిల్వ ఉంచారు. వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశారు. రద్దీ ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని, కరోనా లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్యశాఖ హెచ్చరిస్తోంది. ప్రస్తుతం నమోదవుతున్న వేరియంట్లు తీవ్ర ప్రమాదకరమైనవిగా గుర్తించలేదని నిపుణులు చెబుతున్నా, నిర్లక్ష్యానికి మాత్రం తావు లేదని స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. కరోనా ముగిసిందనుకున్న సమయంలో మళ్లీ అలర్ట్ మోగడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. గత అనుభవాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం అప్రమత్తంగా ఉండగా, ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాల్సిన సమయం వచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.**

# మాయదారి మహమ్మారి

- పెరుగుతున్న కరోనా కేసులు
- కొత్త వేరియంట్లతో సర్కార్ అలర్ట్

ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటివరకు సుమారు 30 కరోనా కేసులు నమోదు కాగా, నలుగురు మరణించినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు అలర్ట్ జారీ చేసింది. కరోనా అనుమానితుల కోసం ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చికిత్సా సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించింది.

**బీఏ.2, ఆర్ఎఫ్.5 వేరియంట్లు గుర్తింపు**

కడప, తిరుపతి జిల్లాల నుంచి పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపిన నమూనాల్లో బీఏ.2, ఆర్ఎఫ్.5 సబ్ వేరియంట్లు గుర్తించారు. పరీక్షించిన ఐదు నమూనాల్లో రెండు బీఏ.2, మూడు ఆర్ఎఫ్.5గా నిర్ధారణ అయ్యాయి. ఈ వేరియంట్లు అత్యంత ప్రమాదకరమైనవి కావని, ఇప్పటికే ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిలో మాత్రమే తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్య నిపుణులు తెలిపారు.

**ఆస్పత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు**

డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని 38 బోధనా ఆస్పత్రుల్లో ప్రత్యేక కరోనా వార్డులు ఏర్పాటు చేశారు. ప్రతి ఆస్పత్రిలో కనీసం 10 పడకలు, వెంటిలేటర్ సదుపాయం సిద్ధం చేశారు. జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో కూడా ఐసోలేషన్ పడకలు, ఆర్‌టీపీసీఆర్ పరీక్షలు, చికిత్సా సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అవసరమైన టెస్టింగ్ కిట్లు, పీపీఈ కిట్లు కూడా సరఫరా చేశారు.

**ప్రజలకు జాగ్రత్తల సూచనలు**

ప్రస్తుతం పరిస్థితిపై ఐసీఎంఆర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ నిపుణులతో ఆరోగ్యశాఖ సంప్రదింపులు జరుపుతోంది. కొత్త మార్గదర్శకాలు త్వరలో వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రాంతాల్లో తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, కళ్లను తరచూ తాకకుండా ఉండాలని వైద్యులు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే కరోనా వ్యాప్తిని సమర్థంగా నియంత్రించవచ్చని ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది.

## ఏపీలో కరోనా అప్రమత్తత

- ప్రభుత్వ ఆస్పత్రులు అలర్ట్
- 255 ప్రత్యేక పడకలు సిద్ధం

ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు మళ్లీ నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కరోనా రోగుల చికిత్స కోసం 17 బోధనా ఆస్పత్రుల్లో మొత్తం 255 ప్రత్యేక పడకలు సిద్ధం చేసింది. స్థానిక అవసరాలకు అనుగుణంగా జిల్లా స్థాయి ఆస్పత్రుల్లో కూడా ప్రత్యేక పడకలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రోగులకు అవసరమైన చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వైద్యారోగ్య శాఖ వెల్లడించింది.

**ఔషధాలు, పరికరాల నిల్వ**

కరోనా నియంత్రణ కోసం రాష్ట్రవ్యాప్తంగా మాస్కులు, పీపీఈ కిట్లు, శానిటైజర్లు, ఆర్‌టీపీసీఆర్ కిట్లు, రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచారు. ఆస్పత్రి సూపరింటెండెంట్లు అత్యవసరంగా అవసరమైన వైద్య సామగ్రిని స్థానికంగా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కరోనా లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీప ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.



# పొగాకు రైతులకు జీఎస్టీ తగ్గించండి

- ఆర్థిక మంత్రిని కలిసిన టీడీపీ నేతలు

ఆంధ్రప్రదేశ్ పొగాకు రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఆశ్రయించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు, ఎంపీల బృందం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ముడి పొగాకు (HSN 2401)పై ప్రస్తుతం అమల్లో ఉన్న 40 శాతం జీఎస్టీని 28 శాతానికి తగ్గించాలని విజ్ఞప్తి చేసింది.

**రైతులకు భారీ ఊరట**

ప్రస్తుతం అమలులో ఉన్న అధిక జీఎస్టీ కారణంగా ఎఫ్‌సీవీ పొగాకు విలువ తగ్గుతోందని బృందం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. పన్ను తగ్గిస్తే పొగాకు రైతులతో పాటు డీలర్లు, ఎగుమతిదారులకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని వివరించింది. అంతర్జాతీయ మార్కెట్లో భారత పొగాకు పోటీతత్వం పెరిగి ఎగుమతులు మరింత విస్తరించే అవకాశం ఉంటుందని పేర్కొంది.

**ముడి పొగాకుకే వర్తింపు**

ఈ ప్రతిపాదన పూర్తిగా ముడి పొగాకుకు మాత్రమే సంబంధించినదేనని, తయారైన పొగాకు ఉత్పత్తులకు ఎలాంటి సంబంధం లేదని బృందం స్పష్టం చేసింది. రైతుల ఆదాయం పెరగడంతో పాటు పొగాకు రంగానికి ఊతం లభించేలా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. రాష్ట్రంలోని వేలాది పొగాకు రైతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ తగ్గింపుపై కేంద్రం అనుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని ప్రతినిధి బృందం వ్యక్తం చేసింది.

# ప్రధాని ఇంటి ముట్టడి

## మోదీ రాజీనామాకు డిమాండ్ • రెండు గంటల పాటు హైడ్రామా

- **అదుపులోకి కాంగ్రెస్ నేతలు**
- **ప్రధాని నివాసం వద్ద ఉద్రిక్తత**



### రాహుల్ గాంధీ అరెస్ట్



ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధికార నివాసం 7, లోక్ కల్యాణ్ మార్గ్ వద్ద మంగళవారం భారీ రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, కాంగ్రెస్ ముఖ్య నేతలు కలిసి ప్రధాని నివాసం ఎదుట రెండు గంటలకు పైగా ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రాహుల్ గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని మోడల్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**విద్యార్థులపై చర్యలే నిరసనకు కారణం**

పార్లమెంట్ వైపు నిర్వహించిన విద్యార్థుల ఆందోళనపై ఢిల్లీ పోలీసులు తీసుకున్న చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీల అంశంపై యువతకు న్యాయం చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. "విద్యార్థులపై జరిగిన దాడికి ప్రధాని సమాధానం చెప్పాలి. దేశ యువత భవిష్యత్తును నాశనం చేసినందుకు ప్రధాని, హోంమంత్రి బాధ్యత వహించాలి" అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులపై దాడి ప్రతి భారతీయ కుటుంబంపై జరిగిన దాడితో సమానమని రాహుల్ వ్యాఖ్యానించారు.

**జితేంద్ర సింగ్‌తో చర్చలు**

పరిస్థితిని చక్కదిద్దేందుకు కేంద్రం తరపున మంత్రి జితేంద్ర సింగ్‌ను నిరసన స్థలానికి పంపింది. ఆయన రాహుల్ గాంధీతో చర్చలు జరిపారు. తొలుత పార్లమెంట్‌లో నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంపై చర్చ జరిపితే నిరసన విరమిస్తామని రాహుల్ చెప్పారని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం అందుకు అంగీకరించిన తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కూడా కావాలని కొత్త డిమాండ్ చేశారని జితేంద్ర సింగ్ ఆరోపించారు. దీంతో చర్చలు ఫలించకపోవడంతో పోలీసులు నిరసనను ముగించి కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు.

**విపక్ష నేతల మద్దతు**

ఈ నిరసనకు సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సూలే కూడా సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ ఎంపీలు, పలువురు సీనియర్ నేతలు రాహుల్ గాంధీ వెంట



నిలిచారు. ముందస్తుగా సమాచారం బయటకు వెళ్లకుండా పార్టీ ఎంపీలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి పిలిచి అక్కడి నుంచి నేరుగా ప్రధాని నివాసం వద్దకు తీసుకెళ్లినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళ సీఎం వీడీ సతీష న్‌తోపాటుగా.. కాంగ్రెస్ ముఖ్య నేతలు కూడా నిరసనలో పాల్గొన్నారు.

**చేతులకు కట్టీలు.. అరెస్టుకు ప్రతిఘటన**

పోలీసులు అదుపులోకి తీసుకోకుండా నిరసన కొనసాగించాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ తన సహచరులకు ప్లాస్టిక్ జిప్ టైలను పంపిణీ చేశారు. నిరసనకారులు తమ చేతులను ఒకదానికొకటి కట్టుకుని కూర్చోవడం అక్కడ ప్రత్యేక ఆకర్షణగా మారింది. మరోవైపు ప్రధాని నివాసానికి వెళ్లే అన్ని మార్గాల్లో పోలీసులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి ఇతర నిరసనకారులను అడ్డుకున్నారు. ఈ పరిణామం దేశ రాజకీయాల్లో మరోసారి అధికార, ప్రతిపక్షాల మధ్య ఘర్షణాత్మక వాతావరణాన్ని తెరపైకి తీసుకొచ్చింది.



## మోదీ ఇంటి ముందుకెళ్లి రాహుల్ పోరాటం

- **ఢిల్లీలో ఉత్కంఠ! అరెస్ట్‌తో భగ్గుమన్న రాజకీయం**

ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ముందు ప్రతిపక్షం పోరాటానికి దిగడంతో దేశ రాజధాని ఢిల్లీ మంగళవారం రాజకీయ రణరంగంగా మారింది. "మోదీ రాజీనామా చేయాలి... విద్యార్థులకు న్యాయం జరగాలి" అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, అఖిలేష్ యాదవ్‌తో కలిసి ధర్నాకు కూర్చోవడంతో లోక్ కల్యాణ్ మార్గ్ ఉద్రిక్తతతో ఉక్కిరిబిక్కిరైంది. పరిస్థితి అదుపు తప్పుతుందనే భావించిన పోలీసులు ఒక్కసారిగా రంగంలోకి దిగి నేతలను బలవంతంగా తరలించేందుకు ప్రయత్నించారు. నేలపై పడుకుని రాహుల్ గాంధీ ప్రతిఘటించగా, ఆయనను లాగి తీసుకెళ్లే క్రమంలో తోపులాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆయన స్వల్ప గాయమైంది. మరోవైపు కదులుతున్న పోలీసు బస్సు తలుపును పట్టుకుని ప్రియాంక గాంధీ నిరసన తెలపడం అక్కడ హైడ్రామాకు తెరలేపింది. కాంగ్రెస్ నేతల అరెస్టులతో రాజధాని రాజకీయంగా దద్దరిల్లగా, నీట్ వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సిద్ధమని ప్రకటించినా, ప్రధాని మోదీతో పాటు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై కాంగ్రెస్ వెనక్కి తగ్గలేదు. దీంతో ఈ పోరాటం పార్లమెంట్ నుంచి వీధుల్లోకి రాబోతుందన్న సంకేతాలిచ్చింది.



## సోషల్ మీడియా ఖాతాల బ్లాక్

- **కేంద్ర మంత్రికి వైసీపీ ఫిర్యాదు**

ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీకి చెందిన సోషల్ మీడియా ఖాతాలను అక్రమంగా బ్లాక్ చేస్తున్నారంటూ ఆ పార్టీ ఎంపీలు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను న్యూఢిల్లీలో కలిసి ఫిర్యాదు చేశారు. వైవీ సుబ్బారెడ్డి, గురుమూర్తి, మేడా రఘునాథ్‌రెడ్డి, గొల్ల బాబురావు కలిసి ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు.

**అప్రజాస్వామిక చర్యలంటూ ఆరోపణ**

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల సోషల్ మీడియా ఖాతాలను ఉద్దేశపూర్వకంగా పదేపదే నిలిపివేస్తున్నారని ఎంపీలు ఆరోపించారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధంగా జరుగుతున్న ఈ చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి భంగం కలిగిస్తున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.

**సానుకూల స్పందన**

వైఎస్సార్‌సీపీ ప్రతినిధుల వినతిని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పరిశీలించి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీలు తెలిపారు. అంశాన్ని పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు

## విద్యార్థులను రాజకీయాలకు వాడొద్దు

- **రాహుల్‌పై ధర్మేంద్ర ప్రధాన్ విమర్శలు**
- **మోదీ నివాసం వద్ద నిరసనపై విమర్శలు**

రాహుల్ గాంధీ నిరసనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ విద్యార్థులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్‌లో ఈ అంశంపై సమగ్ర చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, పరిష్కారాల కంటే రాజకీయ ప్రదర్శనకే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

**విద్యార్థులకు పరిష్కారాలే లక్ష్యం**

నీట్ సహా పేపర్ లీక్‌ల అంశంపై పార్లమెంట్‌లో



చర్చించి విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. విద్యార్థులకు నినాదాలు కాదు, జవాబుదారీతనం, సంస్కరణలు, నమ్మకం అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

## నేడు పొగాకు రైతులతో జగన్ భేటీ

- **ధరలు, మార్కెటింగ్, సమస్యలపై గళం**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పొగాకు రైతులతో సమావేశం కానున్నారు. పొగాకు పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, మార్కెటింగ్ సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. రైతుల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలు సేకరించనున్నట్లు పార్టీ తెలిపింది. ఈ సమావేశానికి నెల్లూరు, ప్రకాశం, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన పొగాకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పొగాకు సాగు లాభసాటిగా లేకపోవడం, మార్కెట్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను జగన్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే కార్యాచరణపై కూడా సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉందని వైఎస్సార్‌సీపీ వర్గాలు వెల్లడించాయి.


## దేవాదుల పంపులకు 24 గంటల విద్యుత్

**నీటి భద్రతే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్**


రాష్ట్రంలో తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దేవాదుల ఎత్తిపోతల పథకం పంపింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ రాత్రి నుంచే దేవాదుల ప్రాజెక్టులోని 9 పంపింగ్ యూనిట్లు 24 గంటల పాటు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తాయని వెల్లడించారు. గోదావరి నుంచి వీలైనంత ఎక్కువ నీటిని ఎత్తిపోసి దేవాదుల పరిధిలోని 9 జిల్లాల 22 రిజర్వాయర్లను నింపడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

**రాజకీయాలపై స్పందన**

ప్రస్తుతం ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని, రాజకీయ విమర్శలకు తాము స్పందించబోమని ఉత్తమ్ స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టుపై



తప్పుడు ప్రచారం చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయాలపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత చేసిన రూ.1,400 కోట్ల ఆరోపణలపై కూడా హరీశ్ రావు స్పష్టత ఇవ్వాలని కోరారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులను వేగవంతం చేసి 2027 డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి 5.6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.



## బిడ్డలను చూసి తల్లి భావోద్వేగం

- **పోలీస్ స్టేషన్‌కు సోనియా గాంధీ**

పోలీస్ స్టేషన్‌లోకి అడుగుపెట్టిన సోనియా గాంధీకి ముందు కనిపించింది రాజకీయ నాయకులు కాదు... తన పిల్లలే. రాహుల్, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్నారన్న సమాచారం అందుకున్న వెంటనే ఆమె అక్కడికి చేరుకున్నారు. ఆ క్షణంలో రాజకీయాలు పక్కకు వెళ్లిపోయాయి. ఓ తల్లిగా తన బిడ్డల క్షేమం తెలుసుకోవాలనే ఆరాటం ఆమె అడుగుల్లో కనిపించిందని అక్కడున్న నేతలు పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు చూసిన సోనియా గాంధీ ముఖంలో కూడా తల్లి ఆందోళన స్పష్టంగా కనిపించిందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ నివాసం సమీపంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ ధర్నా ఉద్రిక్తంగా మారింది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌తో పాటు పలువురు విపక్ష నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నేతల పరిస్థితిపై ఆరా తీశారు.

పోలీస్ స్టేషన్ వెలుపల కాంగ్రెస్ కార్యకర్తలు "నరేంద్ర మోదీ ముర్దాబాద్" అంటూ నినాదాలు చేయడం ప్రారంభించారు. అయితే సోనియా గాంధీ వెంటనే వారిని వారించినట్లు అక్కడి వీడియోల్లో కనిపించింది. అలాంటి నినాదాలు చేయవద్దని, సంయమనం పాటించాలని ఆమె కార్యకర్తలకు సూచించినట్లు తెలుస్తోంది. ఈ దృశ్యం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయింది. రాజకీయ ప్రత్యర్థులు వేరే, వ్యక్తిగత శత్రువులు వేరే అన్న సందేశాన్ని సోనియా గాంధీ తన వైఖరితో ఇచ్చారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## రాహుల్ సీక్రెట్ ప్లాన్ సక్సెస్

**ఎవరికీ తెలియని వ్యూహం • ఖర్గే పుట్టినరోజు పేరుతో ముట్టడి!**

**దేశంలో అత్యంత భద్రత కలిగిన ప్రాంతం... అడుగడుగునా నిఘా... ప్రతి కదలికపై భద్రతా సిబ్బంది కన్ను. అలాంటి ప్రధాని అధికార నివాసం ముందు ఒక్కసారిగా కాంగ్రెస్ అగ్రనేతలు ధర్నాకు కూర్చోవడం దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ప్రభుత్వం, పోలీసులు మాత్రమే కాదు... సొంత పార్టీ ఎంపీలకే చివరి నిమిషం వరకు అసలు ప్లాన్ తెలియకుండా రాహుల్ గాంధీ అమలు చేసిన వ్యూహం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఖర్గే పుట్టినరోజు శుభాకాంక్షల పేరుతో ఎంపీలను ఒకచోట చేర్చి, అక్కడి నుంచి నేరుగా ప్రధాని నివాసం వద్దకు తీసుకెళ్లడం ద్వారా రాహుల్ తన రాజకీయ వ్యూహానికి పదును పెట్టారు. అత్యంత కట్టుదిట్టమైన సెక్యూరిటీ వలయాన్ని దాటుతూ కాంగ్రెస్ ఒక్కసారిగా నిరసన ప్రారంభించడంతో ఢిల్లీ రాజకీయాలు క్షణాల్లో ఉత్కంఠభరితంగా మారిపోయాయి.**

ప్రధాని నరేంద్ర మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ చేపట్టిన నిరసన వెనుక ఆసక్తికరమైన వ్యూహం వెలుగులోకి వచ్చింది. ఈ కార్యక్రమం గురించి ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులు మాత్రమే కాదు... కాంగ్రెస్‌కు చెందిన దాదాపు 25 మంది ఎంపీలకు కూడా ముందుగా సమాచారం ఇవ్వలేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. నిరసన పూర్తిగా రహస్యంగా సాగాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ అగ్రనేతలు ప్రత్యేక ప్రణాళిక అమలు చేసినట్లు తెలిసింది.

**ఖర్గే పుట్టినరోజే అసలు ప్లాన్**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పేందుకు 10 రాజాజీ మార్గ్‌లోని ఆయన నివాసానికి రావాలని ఎంపీలకు సమాచారం ఇచ్చారు. ఖర్గే నివాసం నుంచి ప్రధాని నివాసం కేవలం కొద్ది దూరంలోనే ఉండటంతో ఎవరూ అనుమానం వ్యక్తం చేయలేదు. అక్కడికి చేరుకున్న ఎంపీలకు కూడా అసలు కార్యక్రమం ఏమిటో చివరి వరకు చెప్పలేదు.

**రాహుల్ కాన్వాయ్‌ను అనుసరించండి**

పుట్టినరోజు కార్యక్రమం ముగిసిన వెంటనే రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను ఎలాంటి ప్రశ్నలు అడగకుండా అనుసరించాలని ఎంపీలకు సూచించారు. అందరూ అలాగే వెళ్లి నేరుగా 7, లోక్ కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసం వద్దకు చేరుకున్నారు. అక్కడే ధర్నాకు కూర్చోవాలని చెప్పడంతో చాలామంది ఎంపీలు కూడా ఒక్కసారిగా ఆశ్చర్యపోయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**గాంధీ కుటుంబం మాస్టర్ ప్లాన్**

ఈ వ్యూహాన్ని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే.సి. వేణుగోపాల్ కలిసి రూపొందించినట్లు పార్టీ నేతలు వెల్లడించారు. ముందుగానే సమాచారం బయటకు వస్తే పోలీసులు భారీగా మోహరించే అవకాశం ఉండటంతో ఈ ప్రణాళికను అత్యంత గోప్యంగా అమలు చేశారు. దీంతో కాంగ్రెస్ ఒక్కసారిగా ప్రధాని నివాసం ముందు నిరసన చేపట్టి రాజకీయం



గా అందరి దృష్టిని ఆకర్షించింది.

**రాజకీయంగా కాంగ్రెస్‌కు లాభం**

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ, విద్యార్థులపై పోలీసు చర్యల అంశంలో కాంగ్రెస్ తన ఉనికిని బలంగా చాటుకోవడంలో ఈ వ్యూహం కీలకంగా మారింది. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నేతృత్వంలో జరిగిన ధర్నాకు తర్వాత ఎన్‌సీపీ నేత సుప్రియా సూలే కూడా సంఘీభావం తెలిపారు. అనంతరం పోలీసులు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించినా, ఈ రహస్య ప్రణాళిక దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మాట మార్చిన రాహుల్?

- **కేంద్ర మంత్రి ఆరోపణలు**
- **చర్చలకు ప్రభుత్వం సిద్ధం**

ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ ధర్నా సందర్భంగా జరిగిన చర్చలపై కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ తొలుత పార్లమెంట్‌లో నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీలు, వాటికి సంబంధించిన ఉద్యమాలపై చర్చ జరపాలని మాత్రమే కోరారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే అంగీకరించి, ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమని తెలియజేసిందని వెల్లడించారు. ప్రభుత్వం చర్చకు అంగీకరించిన తర్వాత రాహుల్ గాంధీ మరో షరతు పెట్టారని జితేంద్ర సింగ్ ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కూడా డిమాండ్ చేశారని తెలిపారు. దీంతో చర్చ ఒక్కసారిగా కొత్త మలుపు తిరిగిందని పేర్కొన్నారు.

**మాట మార్చారంటూ మండిపాటు**

కొద్దిసేపటి క్రితమే పార్లమెంట్ చర్చ మాత్రమే కోరిన రాహుల్, తర్వాత తన డిమాండ్లు మారాయని చెప్పారని జితేంద్ర సింగ్ వెల్లడించారు. సీనియర్ నాయకుడిగా ఇచ్చిన మాటను వెంటనే మార్చడం సరికాదని చెప్పగా, అది తన హక్కు అని రాహుల్ సమాధానం ఇచ్చినట్లు మంత్రి ఆరోపించారు. ఎక్కడ కూర్చోవాలన్నది కూడా తన ఇష్టమేనని రాహుల్ వ్యాఖ్యానించినట్లు జితేంద్ర సింగ్ తెలిపారు. జితేంద్ర సింగ్ చేసిన ఆరోపణలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ అధికారికంగా స్పందించాల్సి ఉంది. దీంతో ఆ రోజు జరిగిన చర్చల్లో అసలు ఏం జరిగిందన్న దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## విద్యార్థులపై లాఠీలు

- **మోదీ, షా రాజీనామా చేయాలి**
- **ప్రధానిపై రాహుల్ తీవ్ర విమర్శలు**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ దాడిని మరింత ఉధృతం చేసింది. విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్ ప్రజాస్వామ్యానికి మచ్చ అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాదు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలిసి ప్రధాని కూడా రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, విద్యార్థుల గొంతును అణచివేయడం దేశానికి మంచిది కాదని హెచ్చరించారు.

**పార్లమెంట్‌లో చర్చకు అడ్డంకులా?**

ఉదయం స్పీకర్ ఓం బిర్లాను కలిసి విద్యార్థుల సమస్యపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిపక్షం కోరిందని రాహుల్ వెల్లడించారు. అయితే ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని స్పీకర్ చెప్పారని తెలిపారు. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చ కూడా ప్రభుత్వ అనుమతిపైనే ఆధారపడటం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షం లేవనెత్తుతున్న సమస్యలను చర్చించకుండా తప్పించుకోవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు.

**పూర్తిగా దెబ్బతిన్న విద్యా వ్యవస్థ**

దేశంలోని విద్యా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. పరీక్షల వ్యవస్థను అవినీతి చెదలు పట్టేశాయని అన్నారు. అదే విషయాన్ని విద్యార్థులు చెబుతున్నారని గుర్తు చేశారు. వరుస ప్రశ్నపత్రాల లీకులు యువత భవిష్యత్తును చీకట్లోకి నెట్టాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిరసన చేస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.

**ధర్మేంద్ర ప్రధాన్ కాదు.. అసలు బాధ్యత ఎవరికి?**

విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్ సరైందేనని రాహుల్ అన్నారు. అయితే విద్యార్థులపై లాఠీచార్జ్ చేయించిన బాధ్యత ఆయనది కాదని స్పష్టం చేశారు. పోలీసు చర్యలకు హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని



చెప్పారు. హోంమంత్రి ప్రధానికి జవాబుదారీగా ఉంటారని గుర్తు చేస్తూ, అందుకే అమిత్ షాతో పాటు ప్రధాని మోదీ కూడా రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. గాయపడిన విద్యార్థులను స్వయంగా కలిసి వారి పరిస్థితిని తెలుసుకుంటానని రాహుల్ ప్రకటించారు. ఈ వ్యాఖ్యలతో నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం మరోసారి జాతీయ రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది.

ప్రభాత కిరణమ్
సత్యానికి వారధి
4
GENERAL NEWS
బుధవారం 22 జులై 2026
www.prabhathakiranam.com

# బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవాలకు భక్తుల వెల్లువ

## భక్తులతో కిక్కిరిసిన ఆలయం


హైదరాబాద్‌లోని బల్కంపేట శ్రీ ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణోత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమయ్యాయి. వేలాది మంది భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అభిషేకాలు, పూజలు, కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.

**క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షణ**

భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వీఐపీ రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు, రద్దీ కారణంగా సాధారణ భక్తులు గంటల పాటు క్యూలైన్లలో వేచి ఉండాల్సి వచ్చింది. రద్దీని మరింత సమర్థంగా నియంత్రించాలని పలువురు భక్తులు కోరారు.

**నేడు రథోత్సవం**

రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ప్రార్థించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవం నిర్వహించనున్నారు.



# కేంద్ర నిధుల సమీకరణపై సమీక్ష

## శాఖల సమన్వయానికి సీఎస్ సూచనలు

రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల సమీకరణకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రానికి సమర్పించాల్సిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లు, నివేదికలు, ప్రతిపాదనలు సకాలంలో పంపించాలని సూచించారు. దీంతో కేంద్ర నిధుల విడుదల వేగవంతం అవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రూప్ కోఆర్డినేషన్ సమావేశాల ద్వారా ఆర్థిక వనరుల సమీకరణ, శాఖల సమన్వయం, కేంద్ర-రాష్ట్ర పథకాల అమలు, ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల పురోగతిపై నిరంతర సమీక్ష నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి శాఖ తన పథకాల పురోగతిని సీఎం డ్యాష్‌బోర్డులో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను నవీకరిస్తూ అంతర్గత సమీక్షలు నిర్వహించాలని సూచించారు. రానున్న అసెంబ్లీ, మండలి సమావేశాలకు అవసరమైన సమాచారాన్ని ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



**నీట్ వివాదం**

దేశ రాజకీయాల్లో హీట్ పుట్టిస్తోంది. గోటితో పోయే వ్యవహారాన్ని మోదీ సర్కారు గొడ్డలి దాకా తెచ్చుకుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయ్. చిన్న మొక్కే కదా పీకి పారేస్తామనుకున్న నీట్ పేపర్ లీకేజీ వివాదం ఇప్పుడు మానై మోదీ సర్కారును కుదిపేస్తోంది. నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారన్న విషయంలో వస్తున్న ఆరోపణలపై మోదీ సర్కారు సరైన రీతిలో స్పందించలేదు. దీంతో సర్పయాగంలో చిన్న సర్పానికి ఎరవేస్తే పెద్ద సర్పం ఇరుక్కున్న చందంగా ధర్మేంద్ర ప్రధాన్‌కు చుట్టుకున్న నీట్ వివాదం... ఇప్పుడు మోదీ పీఠానికి కాల సర్పంగా మారింది. ప్రతి విషయాన్ని లైట్ తీసుకునే ప్రధాని నరేంద్ర మోదీ... నీట్ లీకేజీ వ్యవహారాన్ని కూడా.. పెద్ద సీరియస్‌గా పరిగణించలేదు. చినికి చినికి గాలివానలా మారిందన్న చందంగా.. నీట్ పేపర్ లీకేజీపై రగిలిపోయిన యువత.. కాక్రోచ్‌ల రూపంలో దేశ రాజధానిలో కదం తొక్కారు. గతంలో రైతుల ధర్నాతో అట్టుడికిన హస్తిన తాజాగా, కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన ర్యాలీతో మరోసారి కదనరంగాన్ని తలపించింది. అంతా తమ చెప్పు చేతల్లోనే నడుస్తోందన్న ఆలోచనతో ధీమాగా వ్యవహరించిన మోదీ సర్కార్ కాక్రోచ్‌లో బల ప్రదర్శనతో షాక్‌కు గురైంది. చేతులు కాలాక ఆకులుపట్టుకున్న చందంగా... నీట్ పేపర్ లీకేజీపై డామేజ్ కంట్రోల్ చర్యలకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా.. చర్యలు మొదలుపెట్టారు. కేంద్ర మంత్రి నడ్డాను మధ్యవర్తిగా ఉంచి.. కాక్రోచ్ జనతా పార్టీతో మంతనాలు జరిపారు. కానీ కాక్రోచ్‌లు చేసిన డిమాండ్లు చూశాక.. దానిని అమలు చేసే విషయంలో ప్రస్తుతం.. మోదీ సర్కారుకు ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా ఇబ్బందికర పరిస్థితి ఎదురవుతోంది. యువత కథం తొక్కిన పరిణామాలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు అటు కాంగ్రెస్ పార్టీ కూడా.. కొత్త స్కెచ్‌తో కేంద్రాన్ని ఇరకాటంలో పెట్టేందుకు సిద్ధమైంది. నీట్ పేపర్ లీకేజీపై యువత చేసిన డిమాండ్... న్యాయబద్ధమైనదని పార్లమెంట్‌లో గళం విన్పించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఈ రోజు అనూహ్యంగా.. కొత్త రాజకీయ ఎత్తుగడ వేశారు. ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇంటి ముందు ధర్నాకు దిగడంతో వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. రాహుల్‌కు తోడుగా ఆయన సోదరి ప్రియాంక గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, కేరళ సీఎం సతీషన్‌తోపాటు, కాంగ్రెస్ ముఖ్యనేతలు ధర్నాలో పాల్గొన్నారు. కాంగ్రెస్ సీనియర్లందరూ సంఘీభావం ప్రకటించడంతో యావత్ దేశం దృష్టి ఈ నిరసన కార్యక్రమం వైపు మళ్లింది. పార్లమెంట్‌లో సంఖ్యా బలంతో కాంగ్రెస్‌ను కట్టిడి చేయాలనుకున్న కమలనాథులకు రాహుల్ చేస్తున్న ధర్నాను ఎలా తిప్పికొట్టాలో అంతుపట్టడం లేదు. ప్రజలతోపాటు, మీడియా కూడా ఫోకస్ చేయడంతో రాహుల్ గాంధీ ఏకంగా మోదీ రాజీనామాకు డిమాండ్ చేయడం కొసమెరుపు. కేంద్రంతో తాను అమీతుమీ తేల్చుకోడానికి రెడీ అంటూ ప్రకటించిన కాంగ్రెస్ అగ్రనేత... యువతకు న్యాయం జరిగే వరకు... తాను ప్రధాని నివాసం విడిచి వెళ్లేది లేదని శపథం చేశారు. కాక్రోచ్‌లను మంతనాలకు పిలిచి.. ఆందోళలను విరమింపజేసిన మోదీ సర్కార్.. రాహుల్ గాంధీతో రాయబారానికి ఆస్కారం లేకుండా రఫ్ హ్యాండిల్ చేసింది. రాహుల్‌తో కాంగ్రెస్ నేతలందరినీ అరెస్ట్ చేసి ఈడ్చుకెళ్లడంతో ఈ వ్యవహారం మరింత వేడెక్కింది. రాబోయే రోజుల్లో పార్లమెంట్ సమావేశాలను కూడా.. ఇదే వివాదంతో అడ్డుకోవాలన్నది కాంగ్రెస్ వ్యూహంగా కన్పిస్తోంది.





# ఢీ అంటే ఢీ

## అమీతుమీ తేల్చుకునేందుకు రెడీ.. ప్రధానికి రాహుల్ ఝలక్..

వివరాలు 3లో..

### అదుపులోకి తీసుకునే వేళ రాహుల్ ముక్కుకు గాయం

ప్రధాని నివాసం వద్ద ధర్నా ముగించే సమయంలో పోలీసులు రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో ఆయన ముక్కుకు స్వల్ప గాయమై రక్తస్రావం జరిగినట్లు కనిపించింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో రాహుల్ ముక్కు నుంచి రక్తం కారుతున్న ఫొటోను విడుదల చేసింది. పోలీసుల వ్యవహారంపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని ఆరోపించింది. అయితే రాహుల్‌కు గాయం ఎలా జరిగిందనే విషయంపై ఢిల్లీ పోలీసులు అధికారికంగా స్పందించలేదు.



**కాంగ్రెస్ ధర్నాతో బీజేపీకి మైండ్ బ్లాంక్ • అరెస్ట్‌తో దేశ వ్యాప్తంగా అలజడి**



### రాహుల్ సీక్రెట్ ప్లాన్ సక్సెస్

- ఎవరికీ తెలియని వ్యూహం
- ఖర్గే పుట్టినరోజు పేరుతో ముట్టడి!


- ప్రధాని ఇళ్లు ముట్టడి
- మోదీ రాజీనామాకు డిమాండ్
- రెండు గంటల హైడ్రామా

## రాహుల్ అరెస్ట్!

- అదుపులోకి కాంగ్రెస్ నేతలు
- ప్రధాని నివాసం వద్ద ఉద్రిక్తత

ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధికార నివాసం 7, లోక్ కల్యాణ్ మార్గ్ వద్ద మంగళవారం భారీ రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, కాంగ్రెస్ ముఖ్య నేతలు కలిసి ప్రధాని నివాసం ఎదుట రెండు గంటలకు పైగా ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రాహుల్ గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని మోడల్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

### బిడ్డలను చూసి తల్లి భావోద్వేగం



**పోలీస్ స్టేషన్‌కు సోనియా గాంధీ**

పోలీస్ స్టేషన్‌లోకి అడుగుపెట్టిన సోనియా గాంధీకి ముందు కనిపించింది రాజకీయ నాయకులు కాదు... తన పిల్లలే. రాహుల్, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్నారన్న సమాచారం అందుకున్న వెంటనే ఆమె అక్కడికి చేరుకున్నారు. ఆ క్షణంలో రాజకీయాలు పక్కకు వెళ్లిపోయాయి. ఓ తల్లిగా తన బిడ్డల క్షేమం తెలుసుకోవాలనే ఆరాటం ఆమె అడుగుల్లో కనిపించిందని అక్కడున్న నేతలు పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు చూసిన సోనియా గాంధీ ముఖంలో కూడా తల్లి ఆందోళన స్పష్టంగా కనిపించిందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.



## యువత వెంటే కాంగ్రెస్

### రాహుల్‌కు రేవంత్ మద్దతు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనకు బహిరంగ మద్దతు ప్రకటించారు. దేశ యువత భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ పోరాడుతున్నారని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాహుల్ చేస్తున్న ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి తన సందేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న యువతకు ధైర్యం చెబుతున్నారని తెలిపారు. యువత న్యాయం కోసం చేస్తున్న పోరాటంలో కాంగ్రెస్ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని పేర్కొన్నారు. "దేశ ఆశ రాహుల్ గాంధీ... దేశ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారు. భారత యువతతో కాంగ్రెస్ ఎప్పుడూ ఉంటుంది" అని రేవంత్ ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనపై కాంగ్రెస్ మరింత దూకుడు పెంచినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## మాట మార్చిన రాహుల్?

- కేంద్ర మంత్రి ఆరోపణలు
- చర్చలకు ప్రభుత్వం సిద్ధం

ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ ధర్నా సందర్భంగా జరిగిన చర్చలపై కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ తొలుత పార్లమెంట్‌లో నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీలు, వాటికి సంబంధించిన ఉద్యమాలపై చర్చ జరపాలని మాత్రమే కోరారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే అంగీకరించి, ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమని తెలియజేసిందని వెల్లడించారు. ప్రభుత్వం చర్చకు అంగీకరించిన తర్వాత రాహుల్ గాంధీ మరో షరతు పెట్టారని జితేంద్ర సింగ్ ఆరోపించారు. (వివరాలు 3లో..)





## రైతుల దండయాత్రకు బ్రేక్

- ఢిల్లీకి సరిహద్దుల్లో దిగ్బంధం!
- వాణిజ్య ఒప్పందంపై ఆగ్రహం

భారత్‌అమెరికా ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా ఢిల్లీలో నిర్వహించనున్న మహా ర్యాలీకి వెళ్తున్న పంజాబ్ రైతులను హర్యానా పోలీసులు సరిహద్దుల వద్ద అడ్డుకున్నారు. శంభుఅంబాలా, ఖనౌరీజింద్ సరిహద్దుల్లో భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి రైతుల వాహనాలు, బస్సులను ముందుకు వెళ్లనివ్వలేదు. దీంతోరెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. (వివరాలు 5లో..)



5లో..

## రెండో రోజూ రచ్చే.. ముందుకు సాగని సభలు

విపక్ష ఆందోళనతో స్థంభించిన పార్లమెంట్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా రెండో రోజూ సజావుగా సాగలేదు.



5లో..

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు షాక్

- ఆదేశాల ఉల్లంఘన హైకోర్టు సీరియస్
- గేటు నంబర్-6 వద్ద అడ్డుకున్న సెక్యురిటీ

## వరికి బ్రేక్ వేయండి



» ప్రత్యామ్నాయ పంటలే భవిష్యత్!
» రైతులకు డిప్యూటీ సీఎం భట్టి సూచన

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్‌లో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. (వివరాలు 5లో..)

## డబుల్ బెడ్‌రూమ్ ఓ డ్రామా



» ఇళ్ల పేరుతో రాజకీయలా?
» ఎన్నికల స్టంట్ అన్న బీజేపీ చీఫ్

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రకటన జీహెచ్‌ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్న రాజకీయ విన్యాసమేనని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు ఆరోపించారు. (వివరాలు 5లో..)

## ఓలా-ఉబర్, ర్యాపిడోకు బ్రేక్

»యాప్ డ్రైవర్ల సేవలు బంద్
»నేడు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె

5లో..

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు షాక్

- ఆదేశాల ఉల్లంఘన హైకోర్టు సీరియస్
- గేటు నంబర్-6 వద్ద అడ్డుకున్న సెక్యురిటీ







హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊహించని పరిణామం ఎదురైంది. మంగళవారం హైకోర్టుకు వచ్చిన ఆయనను గేటు నంబర్ 6 వద్ద భద్రతా సిబ్బంది కొద్దిసేపు నిలిపివేశారు. ఆ గేటు ద్వారా ప్రవేశానికి అనుమతి లేదని చెప్పి, మరో ప్రవేశ ద్వారం ఉపయోగించాలని సూచించారు. అనంతరం ఆయన నిర్ణీత గేటు ద్వారా కోర్టులోకి వెళ్లారు.

**కోర్టు తీవ్ర ఆగ్రహం**

లోతుకుంట గ్రామంలోని భూ వివాదానికి సంబంధించిన ధిక్కరణ పిటిషన్ విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను పదేపదే ఉల్లంఘిస్తున్నారని వ్యాఖ్యానిస్తూ, ఆయనను "అలవాటుగా కోర్టు ఆదేశాలు ఉల్లంఘించే అధికారి"గా జస్టిస్ అనిల్ కుమార్ జుకంటి అభివర్ణించారు. ఇదే కేసులో మూడోసారి ధిక్కరణ పిటిషన్ రావడం కూడా కోర్టు ప్రస్తావించింది.

**చట్టం కంటే ఎవరూ గొప్పవారు కాదన్న కోర్టు**

ప్రభుత్వ అధికారులు కోర్టు ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఐపీఎస్ అధికారి అయినా చట్టానికి అతీతుడు కాదని పేర్కొంది. కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ధిక్కరిస్తే న్యాయవ్యవస్థ ప్రతిష్ఠ దెబ్బతింటుందని హెచ్చరించింది. కేసుకు సంబంధించిన పూర్తి అఫిడవిట్ దాఖలు చేయాలని అధికారులను ఆదేశిస్తూ విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.




# వరికి బ్రేక్ వేయండి

- ప్రత్యామ్నాయ పంటలే భవిష్యత్!
- రైతులకు డిప్యూటీ సీఎం భట్టి సూచన



ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్‌లో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. వరి, పత్తిపై పూర్తిగా ఆధారపడకుండా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనా నష్టాలు తగ్గించేలా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రణాళికా శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.

**ఎల్‌నినోపై ప్రభుత్వ అప్రమత్తత**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్‌నినో పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తున్నారని భట్టి తెలిపారు. లోటు వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, తాగునీటి పరిస్థితి, విద్యుత్ ఉత్పత్తి, వినియోగం వంటి అంశాలపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తోందన్నారు. ముందస్తు ప్రణాళికలతో వ్యవసాయం, తాగునీటి రంగాలపై ప్రభావం తగ్గించే చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

**సోలార్ వినియోగంపై దృష్టి**

వర్షాకాలంలోనూ వేసవి స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదవుతోందని భట్టి తెలిపారు. పగటి వేళల్లో అందుబాటులో ఉండే సౌర విద్యుత్‌ను ఎక్కువగా వినియోగిస్తే రైతులకు ఖర్చు తగ్గుతుందని చెప్పారు. పంటల నిర్వహణతో పాటు గృహ అవసరాలకు కూడా సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. సమర్థవంతమైన ఎనర్జీ మేనేజ్‌మెంట్‌తో విద్యుత్ సరఫరాను స్థిరంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

**ప్రతి జిల్లాలో అవగాహన సదస్సులు**

ఎల్‌నినో ప్రభావంపై గ్రామీణ స్థాయి వరకు అవగాహన కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి పేర్కొన్నారు. ఇలాంటి సదస్సులను అన్ని జిల్లాల్లో నిర్వహించి రైతులు, ప్రజలు, అధికారులను భాగస్వాములను చేయాలని అధికారులకు ఆదేశించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విధానాలు మార్చుకుంటేనే భవిష్యత్తులో నష్టాలను తగ్గించుకోవచ్చని స్పష్టం చేశారు. రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని భట్టి విక్రమార్క సూచించారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఓ డ్రామా

- ఇళ్ల పేరుతో రాజకీయలా?
- ఎన్నికల స్టంట్ అన్న బీజేపీ చీఫ్



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రకటన జీహెచ్‌ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్న రాజకీయ విన్యాసమేనని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటూ హామీలు ఇవ్వడం కొత్త కాదని, ఎన్నికలు దగ్గరపడిన ప్రతిసారీ ఇలాంటి ప్రకటనలు వస్తున్నాయని అన్నారు.

**రూ.10 వేల డిపాజిట్‌పై అభ్యంతరం**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.10 వేల డిపాజిట్ తీసుకోవడాన్ని రామచందర్‌రావు తప్పుబట్టారు. సుమారు 7 వేల ఇళ్లకు లక్షలాది మంది దరఖాస్తు చేసే అవకాశం ఉందని, ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వం భారీ మొత్తాన్ని సమీకరించాలని చూస్తోందని ఆరోపించారు. పేదల నుంచి డబ్బు వసూలు చేయడం సంక్షేమం కాదని విమర్శించారు.

**రాజీవ్ స్వగృహ ఇళ్లను ఇవ్వాలని డిమాండ్**

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించిన రాజీవ్ స్వగృహ ఇళ్లు ఇప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయని రామచందర్‌రావు అన్నారు. ఆ ఇళ్లకు మరమ్మతులు చేసి, ఎలాంటి డిపాజిట్ లేకుండా అర్హులైన పేదలకు వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇళ్లను వినియోగంలోకి తీసుకురాకుండా కొత్త హామీలు ఇవ్వడం ప్రజలను మోసం చేయడమేనని వ్యాఖ్యానించారు.

**'క్యూర్' కాదు.. 'పెయిన్'**

ప్రభుత్వం తీసుకొస్తున్న 'క్యూర్' చట్టం ప్రజలకు ఉపశమనం కాదని, కొత్త పన్నుల భారాన్ని మోపే చట్టమని రామచందర్‌రావు విమర్శించారు. ఈ చట్టంలో శాస్త్రీయ పన్నుల విధానం కనిపించడం లేదని, రెసిడెన్షియల్ అసోసియేషన్లు కూడా వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా, అసెంబ్లీలో సమగ్ర చర్చ లేకుండానే చట్టాన్ని తీసుకురావడం సరికాదన్నారు. అభ్యంతరాలను పరిశీలించిన తర్వాతే అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.

# జాతీయ బాధ్యతగా పేపర్ లీక్‌ల నివారణ

- పరీక్షల సంస్కరణకు ప్రధాని మోదీ పిలుపు
- లీక్‌లపై ఉక్కుపాదం మోపుతామని వెల్లడి



నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన వేళ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పేపర్ లీక్‌లను అరికట్టడం దేశం మొత్తం బాధ్యత అని స్పష్టం చేశారు. జాతీయ పరీక్షల వ్యవస్థపై ప్రజల్లో పూర్తి నమ్మకం పెంచేలా లోపాలకు తావులేని విధానాన్ని రూపొందించాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు.

**• దోషులకు అత్యంత కఠిన శిక్ష**

నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు కారణమైన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని ఆదేశించినట్లు రిజిజు తెలిపారు. లీక్ సమాచారం వెలుగులోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం వేగంగా స్పందించిందని చెప్పారు. దర్యాప్తు ప్రారంభించడంతో పాటు నిందితులను అరెస్టు చేసినట్లు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా వెంటనే రీఎగ్జామ్ నిర్వహించిన విషయాన్ని కూడా ప్రధాని గుర్తు చేశారని వెల్లడించారు.

**• పరీక్షల వ్యవస్థకు పటిష్ఠ రక్షణ**

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పూర్తి భద్రత కలిగిన పరీక్షల వ్యవస్థను రూపొందించాలని ప్రధాని సూచించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్షలపై ఎలాంటి అనుమానాలు తలెత్తకుండా సాంకేతికంగా బలోపేతం చేయాలని అన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు, మోసాలపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు కేంద్ర విద్యాశాఖ ప్రత్యేక వెబ్‌సైట్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చిందని వివరించారు.

**• యువత భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం**

దేశ యువత భవిష్యత్తు అత్యంత ముఖ్యమని ప్రధాని స్పష్టం చేసినట్లు రిజిజు చెప్పారు. రాజకీయ భేదాలు సహజమే అయినా యువత సంక్షేమం విషయంలో అన్ని పార్టీలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షం కూడా సహకరించాలని కోరారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే విద్యా వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని సందేశం ఇచ్చినట్లు రిజిజు వెల్లడించారు.

# కొడంగల్ పనుల్లో జాప్యం వద్దు

- పనులు వేగంగా పూర్తి చేయండి
- అభివృద్ధి పనులపై సీఎం సమీక్ష
- ఆగస్టు 30న మళ్లీ వస్తానన్న రేవంత్



కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం హకీంపేట ఎడ్యుకేషన్ హబ్‌ను పరిశీలించిన అనంతరం అక్కడే వివిధ శాఖల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రతి ప్రాజెక్టు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పనుల అమలులో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు.

**ఎత్తిపోతల ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి**

మక్తల్-నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు పురోగతిపై సీఎం ఆరా తీశారు. భూసేకరణలో ఎలాంటి జాప్యం జరగకూడదని అధికారులకు స్పష్టం చేశారు. అవసరమైన సర్వేయర్ల నియామకం, నిధుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భూసేకరణ పూర్తైన వెంటనే టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**గ్రామీణ మౌలిక వసతులపై ఆదేశాలు**

నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. ఏ తండాకు రహదారి లేదనే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చూడాలని చెప్పారు. కొత్త గ్రామ పంచాయతీలకు భవనాలు నిర్మించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మున్సిపాలిటీలు, బస్‌స్టేషన్లు, చెరువుల అభివృద్ధి పనులు కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు.

**ఎడ్యుకేషన్ హబ్‌పై అసంతృప్తి**

హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో సాగకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంజినీరింగ్ కళాశాల, హాస్టళ్లు, వెటర్నరీ కళాశాల, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కళాశాలల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. ప్రతి ప్రాజెక్టుపై నెలవారీ నివేదికలు తనకు అందించాలని ఆదేశించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సస్పెన్షన్‌కు కూడా వెనుకాడవద్దని హెచ్చరించారు.

**ఆగస్టు 30న మళ్లీ పరిశీలన**

హబ్ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్ల కేటాయింపులో జాప్యం జరగడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే వారంలోగా పట్టాలు అందించాలని ఆదేశించారు. ఆగస్టు 30న మళ్లీ హకీంపేటకు వస్తానని, పనుల పురోగతిని సమీక్షించి అక్కడే బస చేస్తానని ప్రకటించారు. ఇకపై ప్రతి నెల ఒక రోజు ఎడ్యుకేషన్ హబ్‌లోనే గడుపుతూ పనులను స్వయంగా పరిశీలిస్తానని అధికారులకు స్పష్టం చేశారు.

# రైతుల దండయాత్రకు బ్రేక్

- ఢిల్లీకి సరిహద్దుల్లో దిగ్బంధం!
- వాణిజ్య ఒప్పందంపై ఆగ్రహం



భారత్‌అమెరికా ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా ఢిల్లీలో నిర్వహించనున్న మహా ర్యాలీకి వెళ్తున్న పంజాబ్ రైతులను హర్యానా పోలీసులు సరిహద్దుల వద్ద అడ్డుకున్నారు. శంభు అంబాలా, ఖనౌరీజింద్ సరిహద్దుల్లో భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి రైతుల వాహనాలు, బస్సులను ముందుకు వెళ్లనివ్వలేదు. దీంతో రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

**ర్యాలీకి అనుమతి లేదంటూ**

'దేశ్ బచావో మోర్చా' సమన్వయకర్త సర్వన్ సింగ్ పంధేర్ మాట్లాడుతూ తాము శాంతియుతంగా ఢిల్లీకి వెళ్లి ర్యాలీలో పాల్గొనాలనుకున్నామని చెప్పారు. అయితే బీజేపీ పాలిత హర్యానా ప్రభుత్వం బారికేడ్లు ఏర్పాటు చేసి తమను అడ్డుకుందని ఆరోపించారు. స్థానిక అధికారులతో చర్చలకు సిద్ధంగా ఉన్నామని, ఘర్షణ కోరుకోవడం లేదని స్పష్టం చేశారు.

**రైతుల ఆందోళన ఎందుకంటే**

ప్రతిపాదిత భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందం వ్యవసాయం, పాల ఉత్పత్తులు, చిన్న పరిశ్రమలు, సేవారంగం, డిజిటల్ వాణిజ్యం, పెట్టుబడులు, మేధో సంపత్తి హక్కులు వంటి కీలక రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఒప్పందం రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటే దేశ ఆహార భద్రతపై కూడా ప్రభావం పడుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

**ఉద్యమం మరింత ఉధృతం హెచ్చరిక**

భారతీయ కిసాన్ యూనియన్ నేత గుర్నామ్ సింగ్ చరుణిని కూడా ఢిల్లీకి వెళ్లే మార్గంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు రైతు సంఘాలు తెలిపాయి. రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, చిన్న పరిశ్రమల ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం కాపాడాలని వారు డిమాండ్ చేశారు. తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని 'దేశ్ బచావో మోర్చా' స్పష్టం చేసింది. దీంతో భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందంపై రైతుల నిరసనలు మరోసారి జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# రెండో రోజూ రచ్చే.. ముందుకు సాగని సభలు

## విపక్ష ఆందోళనతో స్థంభించిన పార్లమెంట్

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా రెండో రోజూ సజావుగా సాగలేదు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ, విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జి, రామాలయ విరాళాల చోరీ ఆరోపణలపై విపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దీంతో లోక్‌సభ, రాజ్యసభల్లో పలుమార్లు వాయిదాలు పడ్డాయి. చివరకు రెండు సభలను రోజంతా వాయిదా వేయాల్సి వచ్చింది.

**స్పీకర్‌ను కలిసిన విపక్షం**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని విపక్ష ఎంపీల బృందం స్పీకర్ ఓం బిర్లాను కలిసి విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యపై అత్యవసర చర్చ నిర్వహించాలని కోరింది. విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి ప్రశ్నించినందుకే దాడులకు గురయ్యారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ యువత భవిష్యత్తుపై పార్లమెంట్‌లో చర్చ జరగకపోతే ప్రజాస్వామ్యానికి అర్థమేంటని ప్రశ్నించారు.

**ఖర్గే ఛాంబర్‌లో వ్యూహం**

సభ ప్రారంభానికి ముందు ఇండియా కూటమి ఫ్లోర్ లీడర్లు రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో సమావేశమయ్యారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సుప్రియా సూలే, సంజయ్ రౌత్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు. సభలో ప్రభుత్వాన్ని ఎలా నిలదీయాలనే అంశంపై విపక్షం వ్యూహం రూపొందించింది.

**నినాదాలతో వాయిదాల పరంపర**

ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభం కాగానే లోక్‌సభలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. స్పీకర్ ఓం బిర్లా నిబంధనల ప్రకారం మాట్లాడే అవకాశం ఇస్తామని హామీ ఇచ్చినా నిరసనలు కొనసాగాయి. దీంతో సభను పలుమార్లు వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి కనిపించింది. ఖర్గే మాట్లాడేందుకు ప్రయత్నించగా అధికార పక్ష సభ్యులు ప్రతినినాదాలు చేయడంతో సభ సజావుగా సాగలేదు.

**ప్రతిష్టంభన కొనసాగుతుందా?**

నీట్ లీకేజీ, విద్యార్థుల ఆందోళనపై ప్రభుత్వం సమగ్ర చర్చకు అంగీకరించే వరకు వెనక్కి తగ్గబోమని విపక్షం స్పష్టం చేసింది. మరోవైపు సభలను సజావుగా నడపాలని అధికార పక్షం కోరుతోంది. కీలక అంశాలపై ప్రతిష్టంభన కొనసాగుతుండటంతో వర్షాకాల సమావేశాలు మరిన్ని రోజులు ఉద్రిక్తంగానే సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# ఓలా-ఉబర్, ర్యాపిడోకు బ్రేక్



- యాప్ డ్రైవర్ల సేవలు బంద్
- నేడు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె

తెలంగాణలో నేడు ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు భారీ సమ్మెకు దిగుతున్నారు. యాప్ ఆధారిత క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ సిబ్బంది, గూడ్స్ రవాణా డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. ముషీరాబాద్‌లో జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమ్మె కారణంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో రవాణా సేవలు కొంత మేర ప్రభావితమయ్యే అవకాశం ఉంది.

**డ్రైవర్ల ప్రధాన డిమాండ్లు**

కనీస బేస్ ఫేర్ నిర్ణయించాలని, ప్రతి కిలోమీటర్‌కు, ప్రతి నిమిషానికి న్యాయమైన చార్జీలు అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. గిగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మోటార్ వెహికల్ అగ్రిగేటర్ మార్గదర్శకాలు 2025తో పాటు గిగ్ ప్లాట్‌ఫామ్ కార్మికుల నిబంధనలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**ప్రజలకు క్షమాపణ**

తెలంగాణ గిగ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలాహుద్దీన్ ప్రజలకు కలిగే అసౌకర్యంపై క్షమాపణ తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతోనే సమ్మె నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఈ ఉద్యమం కేవలం వేతనాల కోసమే కాదని, కార్మిక హక్కులు, సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవనోపాధి కోసం జరుగుతోందని వివరించారు.

**ఆగస్టు 8 నుంచి నిరవధిక హెచ్చరిక**

ప్రభుత్వం, అగ్రిగేటర్ సంస్థలు తమ డిమాండ్లపై స్పందించకపోతే ఆగస్టు 8 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. వేలాది మంది ఓలా, ఉబర్, ర్యాపిడో, స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, జెప్టో వంటి సంస్థలతో అనుబంధం ఉన్న కార్మికులు ఈ ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నారు. దీంతో నేడు నగరంలో క్యాబ్ బుకింగ్‌లు, ఫుడ్ డెలివరీ సేవలు, యాప్ ఆధారిత రవాణాపై గణనీయమైన ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

ఒకప్పుడు యువత కలలతో యుద్ధం చేసేది. ఇప్పుడు తమ భవిష్యత్‌ను కాపాడుకోవడానికి వ్యవస్థతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఢిల్లీ వీధుల్లో కనిపించిన కాక్రోచ్ మార్చ్ ఫాస్ట్ ఒక వినూత్న నిరసన మాత్రమే కాదు... అది దేశ యువత గుండెల్లో పేరుకుపోయిన ఆవేదనకు రూపం. చేతిలో పుస్తకం ఉండాల్సిన విద్యార్థి చేతిలో నిరసన జెండా కనిపిస్తే, అది ఒక్క విద్యార్థి ఓటమి కాదు... మొత్తం వ్యవస్థ వైఫల్యానికి సంకేతం. ఈ యుద్ధంలో ఆయుధాలు లేవు. తుపాకులు లేవు. కానీ ప్రశ్నలే మిగిలాయి. కన్నీళ్లు ఉన్నాయి. కోపం ఉంది. నమ్మకం కోల్పోయిన ఒక తరం ఉంది. ఉద్యోగం కోసం ఏళ్ల తరబడి చదివిన యువకుడు పరీక్ష వాయిదా పడితే మళ్లీ మొదటి నుంచి సిద్ధం కావాలి. ప్రశ్నాపత్రం లీకైతే అతని కష్టం గాలిలో కలిసిపోతుంది. నియామకాలు ఆలస్యమైతే అతని వయసు గడిచిపోతుంది. ఇంట్లో తల్లిదండ్రుల ఆశలు భారంగా మారతాయి. సమాజం "ఇంకా ఉద్యోగం రాలేదా?" అని అడిగే ప్రతి ప్రశ్న అతని మనసులో మరో గాయం చేస్తుంది. ఈ గాయాలు బయటకు కనిపించవు. కానీ ఒక రోజు అవే ఉద్యమాలుగా మారిపోతాయి. ప్రతి ఆత్మహత్య వెనుక ఒక విద్యార్థి మాత్రమే చనిపోడు. ఒక కుటుంబం విరిగిపోతుంది. ఒక తల్లి ఆశ చనిపోతుంది. ఒక తండ్రి గర్వం కూలిపోతుంది. అయినా ప్రతి విషాదం తర్వాత కొన్ని ప్రకటనలు... కొన్ని హామీలు.. కొన్ని కమిటీలు తప్ప మూల సమస్యలపై శాశ్వత పరిష్కారం కనిపించడం లేదనే భావన యువతలో పెరుగుతోంది. అదే ఆవేదన ఇప్పుడు వీధుల్లోకి వచ్చింది. అదే అసంతృప్తి కొత్త రూపాల్లో వ్యక్తమవుతోంది. బొద్దింకలను చూసి అసహ్యపడే మన సమాజమే... ఇప్పుడు వాటినే నిరసనకు ప్రతీకగా మోసుకెళ్తున్న విద్యార్థులను చూస్తోంది. ఇది కాక్రోచ్‌ల కథ కాదు. ఇది విసిగిపోయిన యువత కథ. ఇది తమ మాట వినిపించుకోవాలని తపిస్తున్న ఒక తరం కథ. ఇది "మమ్మల్ని వినండి" అని ప్రజాస్వామ్యాన్ని వేడుకుంటున్న గొంతుల వ్యథ. సమస్యలు పేరుకుపోతే నిరసనలు పుడతాయి. నిరసనలను పట్టించుకోకపోతే ఉద్యమాలు పుడతాయి. ఉద్యమాలను కూడా నిర్లక్ష్యం చేస్తే చరిత్ర కొత్త మలుపు తిరుగుతుంది. ఢిల్లీ వీధుల్లో కనిపించిన దృశ్యాలు ఒక నగరానికే పరిమితం కావచ్చు. కానీ వాటి వెనుక ఉన్న ఆవేదన దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది విద్యార్థుల మనసుల్లో ప్రతిధ్వనించే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రశ్నలు అడిగే యువతను శత్రువులుగా చూడకుండా... వారి మాట వినే సంస్కృతి ఏర్పడితేనే ఈ యుద్ధం ముగుస్తుంది. లేకపోతే ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని భావించే వారి సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. ఎందుకంటే భవిష్యత్‌పై నమ్మకం కోల్పోయిన యువత అడిగే ప్రశ్నలకు చివరికి సమాధానం చెప్పాల్సిందే.

ఉప్పొంగిన యువత..
పోరాటంతోనే భవిత

బొద్దింకల పార్లమెంట్ ముట్టడి..
బెడిసికొట్టిన పోలీస్ కట్టడి

ఇది బొద్దింకల మార్చ్ కాదు..
యువతరం గుండె చప్పుడు

పాలకులకు హెచ్చరిక..

జెన్‌జీ ఉద్యమంలో కీలక మలుపు
ఆవేదనతో వీధుల్లోకి విద్యార్థి..

ప్రశ్నలకు సమాధానమేది?



# యూత్‌తో పెట్టుకుంటే..
# ఇత్తడే

## అ"ధర్మేంద్రు"డికి అండ..
## మోదీ సర్కారుకు గుదిబండ











నాకు బొద్దింకలు అంటే చిన్నప్పటి నుంచే భయం. ఇంట్లో ఒక్కటి కనిపించినా గుండె దడపుట్టేది. వంటగదిలో బొద్దింకలు కనిపిస్తే ఆ రోజు తినాలన్న ఆసక్తే పోయేది. ఏ ఆహారంపైకి ఎక్కిందో, ఎక్కడి నుంచి వచ్చిందో తెలియని అసహ్యం వెంటాడేది. వాటిని దూరం పెట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేశాను. మందులు చల్లాను. శుభ్రం చేశాను. అయినా అవి మళ్లీ మళ్లీ కనిపించేవి. కానీ ఢిల్లీలో వేలాది మంది విద్యార్థులు చేతుల్లో బుద్ధింకల ప్రతిరూపాలతో వీధుల్లోకి రావడం చూసినప్పుడు, నా మనసులో ఉన్న భయం ఒక్కసారిగా మరో భావనగా మారింది. అది బొద్దింకల పోరాటం కాదు.. తమను పట్టించుకోని వ్యవస్థపై విద్యార్థుల నిరసనకు ప్రతీకగా మారిన ఆ దృశ్యం దేశాన్ని ఆలోచింపజేసింది. ఏ ఉద్యమానికైనా ఒక గుర్తు ఉంటుంది. ఒక నినాదం ఉంటుంది. ఒక ప్రతీక ఉంటుంది. ఢిల్లీలో జరిగిన ఈ నిరసనలో బొద్దింకలు అదే ప్రతీకగా మారింది. పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదనే భావనను వ్యంగ్యంగా వ్యక్తం చేయడానికి విద్యార్థులు ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. వేల సంఖ్యలో పాల్గొన్నవారు మాత్రమే కనిపించి ఉండొచ్చు. కానీ వారి వెనుక నిలబడ్డ లక్షలాది మంది యువత మనసుల్లో కూడా అదే ప్రశ్న ఉంది. చదివితే ఉద్యోగం వస్తుందా? పరీక్ష రాస్తే న్యాయం జరుగుతుందా? ప్రతిభకు విలువ ఉందా? లేక భవిష్యత్ కూడా రాజకీయాల చేతుల్లోనే చిక్కుకుపోయిందా? ఇది ఒక్క రోజులో పుట్టిన ఆవేశం కాదు. సంవత్సరాలుగా పేరుకుపోతున్న అసంతృప్తి. పరీక్షల నిర్వహణలో లోపాలు, ప్రశ్నాపత్రాల లీకులు, నియామకాలలో జాప్యం, ఖాళీ ఉద్యోగాల భర్తీలో ఆలస్యం, విద్యా విధానాలపై స్పష్టత లేకపోవడం... ఇవన్నీ యువతలో నిరాశను పెంచాయి. పరీక్ష కోసం నెలలు, సంవత్సరాలు సిద్ధమయ్యే విద్యార్థికి ఒక్క తప్పు ఎంతటి నష్టాన్ని కలిగిస్తుందో పాలకులకు అర్థం కావడం లేదని యువత భావిస్తోంది. పరీక్ష రద్దయితే పోయేది కేవలం ఒక పరీక్ష కాదు. ఒక సంవత్సరం. ఒక కుటుంబం ఆశ. ఒక విద్యార్థి కల.

**ఆత్మహత్యల వెనుక కనిపించని బాధ**

దేశంలో అనేక సందర్భాల్లో పరీక్షల ఒత్తిడి, ఉద్యోగ అవకాశాల కొరత, అనిశ్చిత భవిష్యత్తు కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు వెలుగుచూశాయి. ప్రతి ఘటన తర్వాత సంతాపం వ్యక్తమవుతోంది. విచారణలు జరుగుతాయి. హామీలు వస్తాయి. కానీ వ్యవస్థలో మార్పు ఎంతవరకు కనిపించిందన్న ప్రశ్న మాత్రం అలాగే మిగిలిపోతుంది. ఒక విద్యార్థి ప్రాణం పోతే అది ఒక లెక్క మాత్రమే కాదు. ఒక కుటుంబం కూలిపోవడం. ఒక తల్లి కన్నీరు. ఒక తండ్రి ఆశలు ముగియడం. ఒక సమాజం వైఫల్యం. ఈరోజు యువతలో పెద్ద సమస్య నిరుద్యోగం మాత్రమే కాదు. నమ్మకం కోల్పోవడం. ఎంత కష్టపడి చదివినా ఫలితం ఉంటుందా అనే సందేహం. పరీక్ష ఎప్పుడు జరుగుతుందో తెలియదు. ఫలితం ఎప్పుడు వస్తుందో తెలియదు. ఉద్యోగం ఎప్పుడు భర్తీ అవుతుందో తెలియదు. ఈ అనిశ్చితి ప్రతి యువకుడిని మానసికంగా అలసటకు గురిచేస్తోంది. ఉద్యోగం లేక కుటుంబానికి సమాధానం చెప్పలేకపోతున్నారు. వయసు పెరుగుతోంది. అవకాశాలు తగ్గుతున్నాయి. పోటీ పెరుగుతోంది.

**• సాంకేతిక మార్పులు కొత్త భయం**

ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ రంగం భారత యువతకు ఆశాకిరణంగా కనిపించింది. ప్రపంచానికి భారత మేధస్సును చాటింది. లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించింది. ఇప్పుడు కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్, సాంకేతిక మార్పులు ఉద్యోగాల స్వరూపాన్ని వేగంగా మార్చుతున్నాయి. కొత్త నైపుణ్యాలు అవసరమవుతున్నాయి. పాత అవకాశాలు తగ్గుతున్నాయి. ఈ మార్పులకు తగ్గట్టుగా విద్యా వ్యవస్థ సిద్ధం కాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రపంచం మారుతోంది. పరిశ్రమలు మారుతున్నాయి. ఉద్యోగాల స్వరూపం మారుతోంది. కానీ విద్యార్థులను సిద్ధం చేసే విధానం కూడా అదే వేగంతో మారుతోందా? కేవలం పరీక్షలు నిర్వహించడం విద్యా విధానం కాదు. విద్యార్థికి నైపుణ్యం ఇవ్వాలి. ఉపాధికి మార్గం చూపాలి. భవిష్యత్‌పై నమ్మకం కల్పించాలి. అదే విద్యా వ్యవస్థ లక్ష్యం కావాలి. ఉద్యమాలను అణచివేయడం తాత్కాలిక పరిష్కారం మాత్రమే. ప్రశ్నలు అడిగిన ప్రతి విద్యార్థిని శత్రువుగా చూడడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. నిరసన తెలిపిన వారితో మాట్లాడాలి. వారి సమస్యలు వినాలి. సాధ్యమైన పరిష్కారాలు చెప్పాలి. విద్యార్థి వీధిలోకి రావడం అంటే అతను చదువు మానేశాడని కాదు. అతని మాట వినేవారు లేరనే భావన పెరిగిందని అర్థం.

**• ప్రజాస్వామ్యంలో నిరసన హక్కు**

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదు. శాంతియుతంగా నిరసన తెలపడం రాజ్యాంగబద్ధమైన హక్కు. అదే సమయంలో చట్టం, శాంతిభద్రతలు కూడా కాపాడాలి. ఈ రెండింటిని బ్యాలెన్స్ చేయాలి. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉంటే ఉద్రిక్తతలు తగ్గుతాయి. విద్యార్థులు కూడా తమ అభిప్రాయాలను మరింత బలంగా వినిపించగలుగుతారు. దేశ భవిష్యత్ ఎవరిది? ఈరోజు వీధిలో కనిపిస్తున్న ప్రతి విద్యార్థి రేపటి శాస్త్రవేత్త కావచ్చు. వైద్యుడు కావచ్చు. ఇంజనీర్ కావచ్చు. ఉపాధ్యాయుడు కావచ్చు. పరిపాలకుడు కావచ్చు. అతని చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉంది. అలాంటి యువత నిరాశలో మునిగిపోతే అది వ్యక్తిగత నష్టం కాదు. దేశ నష్టం. ఢిల్లీలో కాక్రోచ్‌ల ప్రతీకతో జరిగిన నిరసన ఒక సంఘటన మాత్రమే కాదు. అది యువత మనసులో పేరుకుపోయిన అసంతృప్తికి కనిపించిన రూపం. దానిని ఎగతాళి చేయాలా? లేక అందులో దాగి ఉన్న సందేశాన్ని అర్థం చేసుకోవాలా? అనే నిర్ణయం పాలకులదే. ప్రశ్నలను అణచివేయడం కంటే సమాధానాలు ఇవ్వడం గొప్పది. ఉద్యమాలను అడ్డుకోవడం కంటే వాటి కారణాలను తొలగించడం శాశ్వత పరిష్కారం. విద్యార్థుల గొంతులో వినిపిస్తున్న ఆవేదనను వినగలిగితేనే విద్యా వ్యవస్థపై నమ్మకం తిరిగి వస్తుంది. దేశానికి యువత శక్తి. ఆ శక్తి నిరాశగా మారకుండా కాపాడటం ప్రభుత్వాల బాధ్యత. నిరసనలో కనిపించిన బొద్దింకలు అసలు కథ కాదు. వెనుక వినిపించిన ప్రశ్నలే అసలు కథ. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పే రోజు వచ్చినప్పుడే విద్యార్థుల ఆవేదన తగ్గుతుంది. అదే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం అవుతుంది.







**• యువత ఆవేదనే ఉద్యమం**

ప్రశ్నాపత్రాల లీకులు, నియామకాల జాప్యం, అనిశ్చిత భవిష్యత్‌తో విసిగిపోయిన యువత ఆవేదన ఢిల్లీ వీధుల్లో ఉద్యమంగా మారింది. కాక్రోచ్‌ల ఉద్యమం.. వ్యవస్థ వైఫల్యాన్ని చాటిచెప్పింది.

**• బొద్దింకల సందేశం**

బొద్దింకల ఢిల్లీ మార్చ్ వినూత్న నిరసన మాత్రమే కాదు. ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదనే భావనకు అది వ్యంగ్య ప్రతీక. పాలకుల దృష్టిని ఆకర్షించే ప్రయత్నంగా విద్యార్థులు ఈ రూపాన్ని ఎంచుకున్నారు.

**• పరీక్ష కాదు... భవిష్యత్ పణం**

ప్రశ్నాపత్రం లీకైతే ఒక పరీక్ష మాత్రమే కాదు, విద్యార్థి ఏడాది కష్టం, కుటుంబ ఆశలు, ఉద్యోగ కలలు ఒక్కసారిగా దెబ్బతింటాయి. ఈ అనిశ్చితే యువతలో తీవ్ర నిరాశకు కారణమవుతోంది.

**• ఆత్మహత్యల వెనుక వ్యవస్థ వైఫల్యం**

విద్యార్థుల ఆత్మహత్యలు వ్యక్తిగత విషాదాలు కావు. పరీక్షల ఒత్తిడి, నిరుద్యోగం, అనిశ్చిత భవిష్యత్తు కలిపి వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని యువత భావిస్తోంది.

**• ప్రశ్నలకు సమాధానమే పరిష్కారం**

ఉద్యమాలను అణచివేయడం సమస్యలకు శాశ్వత పరిష్కారం కాదు. విద్యార్థుల గొంతు వినడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, చర్చల ద్వారా పరిష్కారం చూపడమే ప్రజాస్వామ్య బలం.

**• యువత నమ్మకమే దేశ భవిష్యత్**

ఈరోజు వీధిలో నిరసన చేస్తున్న విద్యార్థే రేపటి శాస్త్రవేత్త, వైద్యుడు, పరిపాలకుడు. వారి నమ్మకం కోల్పోతే అది ఒక్క వ్యక్తి నష్టం కాదు, దేశ భవిష్యత్తుకే పెద్ద హెచ్చరిక.

# విద్యార్థులకు ట్రంప్ వార్నింగ్

## సెప్టెంబర్ 15లోగా తిరిగి వెళ్లండి




- **స్టూడెంట్ వీసాలపై కొత్త నిబంధనలు**
- **ఎఫ్-1, జే-1 వీసాదారులకు సూచన**

అమెరికాలో చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థులకు కీలక సూచనలు జారీ అయ్యాయి. విద్యా విరామం కోసం స్వదేశాలకు వచ్చిన ఎఫ్1, జే1 వీసాదారులు సెప్టెంబర్ 15లోగా అమెరికాకు తిరిగి చేరుకోవాలని పలు విశ్వవిద్యాలయాలు సూచించాయి. ఆ తేదీ నుంచి అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖ కొత్త వీసా నిబంధనలను అమలు చేయనుంది. ఈ మార్పులు భారతీయ విద్యార్థులపై కూడా ప్రభావం చూపనున్నాయి.

**సెప్టెంబర్ 15 నుంచి కొత్త విధానం**

ఇప్పటి వరకు అమల్లో ఉన్న "డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్" విధానాన్ని రద్దు చేస్తూ కొత్త నిబంధనలు తీసుకొస్తున్నారు. కొత్త విధానం ప్రకారం ఎఫ్1 విద్యార్థి వీసా, జే1 ఎక్స్చేంజ్ వీసా, విదేశీ జర్నలిస్టులకు ఇచ్చే ఐ వీసాపై అమెరికాలో గరిష్ఠంగా నాలుగేళ్ల వరకు మాత్రమే ఉండే అవకాశం ఉంటుంది. చదువు పూర్తైన తర్వాత లభించే గ్రేస్ పీరియడ్‌ను కూడా 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గించారు. గడువు పొడిగించాలంటే యూఎస్‌సీఐఎస్ అనుమతి తప్పనిసరి కానుంది.

**పాత విధానానికి పరిమిత రక్షణ**

సెప్టెంబర్ 15 నాటికి ఇప్పటికే అమెరికాలో డి/ఎస్ విధానంలో ఉన్న విద్యార్థులకు కొంత ఉపశమనం కల్పించారు. వారి ఫామ్ ఐ20లో పేర్కొన్న కోర్సు పూర్తయ్యే వరకు లేదా ఆమోదించిన ఓపీటీ గడువు ముగిసే వరకు ఉండేందుకు అనుమతి ఉంటుంది. అయితే ఈ వెసులుబాటు కూడా గరిష్ఠంగా నాలుగేళ్లకు మాత్రమే పరిమితం అవుతుంది. నవంబర్ 14, 2030 తర్వాత ఈ రక్షణ వర్తించదు.

**భారతీయ విద్యార్థుల్లో ఆందోళన**

కొత్త నిబంధనలతో భారతీయ విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ముఖ్యంగా పీహెచ్‌డీ, వైద్య విద్య, పరిశోధన కోర్సులు నాలుగేళ్ల కంటే ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉండటంతో చదువుపై ప్రభావం పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వీసా పొడిగింపు ప్రక్రియ ఆలస్యం అయితే పరిశోధనలు నిలిచిపోవచ్చని, విశ్వవిద్యాలయాలకు అంతర్జాతీయ ప్రతిభను కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నిబంధనల అమలుపై అమెరికాలోని విద్యాసంస్థలు, వలస నిపుణులు పునరాలోచన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## పార్ట్ టైమ్ జాబ్స్ వద్దు

- **కంఫర్ట్ జోన్ వీడితేనే విజయం**
- **విజయానికి ధైర్యమే పెట్టుబడి**
- **అమెరికాలో భారత మహిళ సందేశం**

జీవితంలో విజయం సాధించాలంటే కంఫర్ట్ జోన్‌ను వదిలి ముందుకు సాగాలని యువ పారిశ్రామికవేత్త సోనామి సూచించారు. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయనే కారణంతో కలలను వదులుకోవద్దని చెప్పారు. పెద్ద లక్ష్యాలు పెట్టుకుని వాటి కోసం నిరంతరం ప్రణాళికలు రూపొందిస్తూ, కొత్త విషయాలు నేర్చుకుంటూ ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.

**కలల కోసం నిరంతర ప్రయాణం**


వ్యాపారం ప్రారంభించాలనే ఆలోచన ఉన్నవారు ఎప్పుడూ వెనక్కి తగ్గకూడదని సోనామి అన్నారు. ప్రతి అనుభవం ఒక పాఠంగా భావిస్తూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విజయవంతమైన వ్యాపారం ఒక్కరోజులో సాధ్యం కాదని, సహనం, కృషి, పట్టుదల ఉంటే లక్ష్యాన్ని చేరుకోవచ్చని పేర్కొన్నారు.

**సోషల్ మీడియాలో చర్చ**

సోనామి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీశాయి. ఉద్యోగ అవకాశాలు, కెరీర్ ఎదుగుదల, విదేశాల్లో చదువు పూర్తిచేసిన విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్లపై నెటిజన్లు అభిప్రాయాలు పంచుకున్నారు. జీవితంలో పెద్ద విజయాలు సాధించాలంటే తెలిసిన పరిధిని దాటి కొత్త అవకాశాలను స్వీకరించే ధైర్యం అవసరమని ఆమె సందేశం పలువురిని ఆకట్టుకుంది.

# ఇరాన్‌పై మళ్లీ ప్రపంచ దృష్టి

- **పిక్‌యాక్స్ పర్వతంలో అణు రహస్యం**
- **భూగర్భ కేంద్రంపై సంచలన నివేదిక**



ఇరాన్ తన అణు కార్యక్రమానికి సంబంధించిన వేలాది సెంట్రిఫ్యూజ్‌లను నతాంజ్ సమీపంలోని పిక్‌యాక్స్ పర్వత భూగర్భ కేంద్రానికి తరలించినట్లు అమెరికా మీడియా సంస్థ వాల్ స్ట్రీట్ జర్నల్ సంచలన కథనం ప్రచురించింది. అమెరికా, ఇజ్రాయెల్ అధికారుల సమాచారాన్ని ఆధారంగా చేసుకొని ఈ నివేదిక వెలువడింది. 2025 జూన్‌లో జరిగిన 12 రోజుల ఘర్షణ తర్వాత గత శరదృతువులో ఈ తరలింపు జరిగినట్లు ఇజ్రాయెల్ నిఘా సంస్థలు అంచనా వేస్తున్నాయి.

**300 అడుగుల లోతులో భారీ నిర్మాణం**

పిక్‌యాక్స్ కేంద్రం దాదాపు 300 అడుగుల లోతులో ఘనమైన గ్రానైట్ శిలల మధ్య నిర్మించినట్లు సమాచారం. గతంలో దాడులకు గురైన నతాంజ్, ఫోర్డో అణు కేంద్రాల కంటే ఇది చాలా లోతులో ఉండటంతో వైమానిక దాడులతో ధ్వంసం చేయడం అత్యంత క్లిష్టమని నిపుణులు చెబుతున్నారు. గత 15 నెలలుగా ఆ ప్రాంతంలో ట్రక్కుల రాకపోకలు, నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు ఉపగ్రహ చిత్రాలు వెల్లడించాయి.

**ఐఏఈఏకు ప్రవేశం నిరాకరణ**

అంతర్జాతీయ అణుశక్తి సంస్థ తనిఖీ అధికారులకు పిక్‌యాక్స్ కేంద్రంలో ప్రవేశం ఇవ్వడానికి ఇరాన్ నిరాకరిస్తోంది. అక్కడ జరుగుతున్న కార్యకలాపాలపై పూర్తి వివరాలు కూడా వెల్లడించలేదు. అయితే 2021లో ఆ ప్రాంతంలో అణు కార్యకలాపాలు చేపట్టనున్నట్లు ఇరాన్ ముందుగానే సమాచారం ఇచ్చినట్లు ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రోస్సీ వెల్లడించారు. ప్రస్తుతం తనిఖీలకు అనుమతి లేకపోవడం ప్రపంచ దేశాల్లో అనుమానాలను పెంచుతోంది.

**ట్రంప్ హెచ్చరికలు తీవ్రం**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిక్‌యాక్స్ కేంద్రంపై పలు సందర్భాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఆ కేంద్రంపై త్వరలోనే భారీ దాడి చేసే అవకాశం ఉందని హెచ్చరించారు.

# ట్రంప్ మరో హెచ్చరిక

**ఇరాన్‌పై దాడులు కొనసాగుతాయ్ ■ పిక్‌యాక్స్ కేంద్రంపై తీవ్ర హెచ్చరిక**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని నతాంజ్ సమీపంలో ఉన్న పిక్‌యాక్స్ పర్వత భూగర్భ అణు కేంద్రం తదుపరి లక్ష్యంగా మారే అవకాశం ఉందని స్పష్టం చేశారు. లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ అవూన్‌తో వైట్‌హౌస్‌లో జరిగిన సమావేశం సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ ప్రాంతంపై త్వరలోనే భారీ స్థాయిలో దాడులు జరగవచ్చని వెల్లడించారు.

**భూగర్భ కేంద్రంపై అనుమానాలు**

పిక్‌యాక్స్ పర్వతం కింద రహస్య అణు యురేనియం శుద్ధి కేంద్రం ఉన్నట్లు పాశ్చాత్య నిఘా సంస్థలు భావిస్తున్నాయి. ఈ కేంద్రం భూమి లోతుల్లో నిర్మించబడటంతో దానిని లక్ష్యంగా చేసుకోవడం అత్యంత కీలకంగా మారింది. ఇప్పటికే ఇరాన్ అణు మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టం నుంచి కోలుకోవడానికి 20 నుంచి 25 సంవత్సరాలు పట్టవచ్చని ట్రంప్ వ్యాఖ్యానించారు.

**శాంతి చర్చలకు నిరాసక్తత**

ఇరాన్ చర్చలకు ఆసక్తి చూపుతున్నప్పటికీ ప్రస్తుతం అమెరికాకు అలాంటి ఉద్దేశం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ తీవ్ర ఒత్తిడిలో ఉందని, అందుకే చర్చలు కోరుతోందని ఆయన అన్నారు. ఇదే సమయంలో యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారుల సముద్ర దిగ్బంధన హెచ్చరికలను కూడా ట్రంప్ తేలికగా తీసుకున్నారు. అవసరమైతే తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరోవైపు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇరాన్ ప్రతినిధులతో సమావేశమై ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత పెరగకుండా అన్ని పక్షాలు సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు.



## వన్ స్టాప్ సెంటర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

- **పనుల పురోగతి, నాణ్యతపై అధికారులకు సూచనలు.**

**బాపట్ల, జులై 21:** బాపట్ల పట్టణంలో 'వన్ స్టాప్ సెంటర్' నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక మున్సిపల్ హైస్కూల్ సమీపంలో ఉన్న సీడీపీఓ కార్యాలయ ప్రాంగణంలో ఈ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా నిర్మాణాన్ని పరిశీలించి పనుల పురోగతిని మరియు నాణ్యతా ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

అనంతరం సంబంధిత ఇంజనీరింగ్, శాఖాధికారులతో మాట్లాడిన కలెక్టర్.. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు ఎక్కడా తగ్గకుండా చూసుకోవాలని, నిర్దేశిత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమాధవి, సీడీపీఓ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల సంక్షేమానికి శాశ్వత కార్పొరేషన్ డిమాండ్

- **డాక్టర్లు, అడ్వకేట్లు, జర్నలిస్టుల జేఏసీలతో ముఖాముఖి**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక చిహ్నం వద్ద డాక్టర్లు, అడ్వకేట్లు, జర్నలిస్టుల జేఏసీలతో నిర్వహించిన ముఖాముఖి సమావేశం విజయవంతంగా జరిగింది. కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరామ్, అద్దంకి దయాకర్ పాల్గొని ఉద్యమకారుల సమస్యలు, సంక్షేమంపై ప్రతినిధుల అభిప్రాయాలను స్వీకరించారు. సమావేశంలో జర్నలిస్టులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు, డాక్టర్లు, అడ్వకేట్లకు ఎమ్మెల్సీ ప్రాతినిధ్యం, ఉద్యమంలో పాల్గొన్న వారికి గుర్తింపు, సంక్షేమ చర్యలు కల్పించాలని కోరారు. ఉద్యమకారుల సమగ్ర సంక్షేమం కోసం చట్టబద్ధ హోదాతో శాశ్వత కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దాని చైర్మన్, డైరెక్టర్ పదవుల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత సమావేశానికి హాజరై కమిటీకి మద్దతు ప్రకటించారు. ఉద్యమకారుల గుర్తింపుకు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించాలని సూచించారు. అన్ని డిమాండ్లను సమగ్రంగా క్రోడీకరించి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి నివేదిస్తామని కమిటీ సభ్యులు భరోసా ఇచ్చారు.

# భూ అక్రమాలపై కఠిన చర్యలు

- **రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలతో ఊరట**
- **ఆర్‌ఎస్‌కేలతో పారదర్శకత: మంత్రి అనగాని**

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సామాన్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారమే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు (ఆర్‌ఎస్‌కేలు) అని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఆర్‌ఎస్‌కేలు రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా తీసుకొచ్చిన సాంకేతిక విధానమని తెలిపారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం, పారదర్శకత పెంచడం, ప్రజలకు సులభంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ విధానం వల్ల ఏ ఒక్కరికీ నష్టం జరగదని స్పష్టం చేశారు.

**డాక్యుమెంట్ రైటర్లకు భరోసా**

రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలపై ఇప్పటికే డాక్యుమెంట్ రైటర్లతో ప్రభుత్వం చర్చలు జరిపిందని మంత్రి వెల్లడించారు. వారు కూడా ఈ సంస్కరణలకు సానుకూలంగా స్పందించారని చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు స్వప్రయోజనాల కోసం చేస్తున్న ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని, ఎవరినీ ఇబ్బంది పెట్టే ఆలోచన లేదని వివరించారు.

**ప్రతిపక్షంపై విమర్శలు**

ఆర్‌ఎస్‌కేలపై అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని మంత్రి ఆరోపించారు. ప్రతి సంస్కరణను అడ్డుకోవడమే కొందరి లక్ష్యంగా మారిందని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని సూచించారు.

**భూ అక్రమాలపై దర్యాప్తు**

గత ఐదేళ్లలో జరిగిన ప్రతి భూ అక్రమాన్ని ప్రభుత్వం విచారిస్తుందని అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం భూ వ్యవహారాలతో పాటు గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుకు చెందిన భూముల విషయంలో చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వారిపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆధారాలతో నిరూపితమైన ప్రతి అక్రమంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రెవెన్యూ వ్యవస్థలో పూర్తి పారదర్శకత తీసుకురావడం, ప్రజల ఆస్తి హక్కులను పరిరక్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి వెల్లడించారు.

## సకాలంలో సర్ ప్రక్రియ పూర్తి చేయండి

- **90% లక్ష్యంతో అధికారులకు ఆదేశాలు**
- **ఓటర్లకు ఇబ్బందులు వద్దన్న సీఈఓ**

రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)2026 ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఏఎస్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఆన్‌లైన్‌లో ఎన్యుమరేషన్ ఫారమ్ సమర్పించిన ఓటర్లను హార్డ్ కాపీల కోసం ఇబ్బంది పెట్టొద్దని, ఆధార్ కార్డు తప్పనిసరి అని చెప్పరాదని స్పష్టం చేశారు. ఫారమ్ సమర్పణలో ఓటర్లకు అవసరమైన సహాయం అందిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. వీవీఐపీ, వీఐపీ ఓటర్ల పేర్లు జాబితాల్లో ఉండేలా చూడాలని, గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని చెప్పారు. డిజిటలైజేషన్ వేగవంతం చేయడంతో పాటు రాజకీయ పార్టీలతో సమావేశాల్లో పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ వారంలోగా ప్రతి జిల్లాలో ఎన్యుమరేషన్ ప్రక్రియ 90 శాతం పూర్తి చేయాలని, నో మ్యాపింగ్ ఓటర్ల ధృవీకరణను వేగంగా పూర్తి చేసి అన్ని అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.



# 13 డ్రెడ్జింగ్ బోట్లు సీజ్


- **అక్రమ త్రవ్వకాలపై కఠిన చర్యలు**
- **సోషల్ మీడియా ప్రచారం అవాస్తవం**

కోటిలింగాల డిసిల్టేషన్ రీచ్‌లో అక్రమ ఇసుక త్రవ్వకాలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సమక్షంలో గనులు, రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో అనుమతి లేకుండా ఇసుక త్రవ్వకాలు, రవాణాకు వినియోగిస్తున్న 13 డ్రెడ్జింగ్ బోట్లను సీజ్ చేశారు. నూతన ఇసుక విధానం-2024, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. తనిఖీలో మూడు బోట్లు నందూరి రాజు, మూడు ముత్యాల వెంకట రమణ, మూడు కూచిపూడి బాలస్వామికి చెందినవిగా గుర్తించగా, మరో నాలుగు బోట్ల యజమానులు గుర్తించబడకపోవడంతో వాటిని అన్‌క్లెయిమ్డ్‌గా నమోదు చేశారు.

సీజ్ చేసిన 13 డ్రెడ్జింగ్ బోట్లను తదుపరి చట్టపరమైన చర్యల కోసం నీటిపారుదల శాఖకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. వంతెనలకు ఇరువైపులా 500 మీటర్ల పరిధిలో ఇసుక త్రవ్వకాలు చేపడితే కఠిన శాఖాపరమైన, క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదే సమయంలో సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న "28 బోట్లు పట్టుకుని 13 మాత్రమే సీజ్ చేసి, 15 బోట్లు వదిలేశారు" అనే వార్త పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. తనిఖీలో గుర్తించిన 13 డ్రెడ్జింగ్ బోట్లపైనే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నామని, తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని అధికారులు సూచించారు.

# సర్ పూర్తయ్యిందా?

- **మీ ఓటు వివరాలు తెలుసుకోండిలా..**
- **ఒక్క ఎస్ఎంఎస్‌తో ఓటు నమోదు స్థితి**
- **ఓటర్లకు ఎన్నికల సంఘం సూచనలు**



రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఓటర్ల కోసం ఎన్నికల సంఘం సులభమైన సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) మీ వివరాలను నమోదు చేశారా లేదా అనేది ఇప్పుడు ఒక్క ఎస్ఎంఎస్‌తోనే తెలుసుకోవచ్చు.

**ఎలా చెక్ చేయాలి?**

మీ మొబైల్‌లో ECI మీ EPIC నంబర్ అని టైప్ చేసి 1950 నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపాలి. ఉదాహరణకు: ECI XYZ23456. మెసేజ్ పంపిన కొద్దిసేపటికే ఎన్నికల సంఘం నుంచి మీ ఓటరు వివరాలతో కూడిన మెసేజ్ వస్తుంది.

**రిప్లై వస్తే అర్థం ఏమిటి?**

ప్రత్యుత్తరంలో మీ పేరు, ఈపీఐసీ నంబర్ లేదా ఇతర ఓటరు వివరాలు కనిపిస్తే, మీ సమాచారం ఎస్ఐఆర్ ప్రక్రియలో నమోదు అయినట్లు భావించవచ్చు. ఒకవేళ సంబంధిత సమాచారం రాకపోతే వెంటనే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

**రిప్లై రాకపోతే ఏం చేయాలి?**

మెసేజ్‌కు సమాధానం రాకపోయినా మీ వివరాలు నమోదు కాలేదని అర్థం కాదు. అలాంటి పరిస్థితిలో మీ పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)ను సంప్రదించి మీ వివరాలను ధృవీకరించుకోవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఓటరు తమ ఓటు వివరాలను ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




## బిక్కవోలులో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనం

**మొక్కులు చెల్లించిన మనోజ్ రెడ్డి దంపతులు**

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులోని ప్రసిద్ధ గోలింగేశ్వర క్షేత్రంలో ఉన్న కుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్ రెడ్డి, ఆయన సతీమణి సుమేఘ దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు వారితో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



# అది అసాధ్యం

- రోహిత్, కోహ్లీని జట్టు నుంచి తొలగించలేరు
- రెండు కారణాలు వివరించిన మాజీ స్పిన్నర్

టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల భవిష్యత్తుపై జరుగుతున్న చర్చలకు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరూ ఆడాలనుకుంటే భారత జట్టు నుంచి వారిని తప్పించడం చాలా కష్టమని అన్నారు. అందుకు రెండు ప్రధాన కారణాలు ఉన్నాయని వివరించారు. మొదటిది వారి అద్భుతమైన కెరీర్ రికార్డు అని, రోహిత్ ఇప్పటికే దాదాపు 12 వేల అంతర్జాతీయ పరుగులు సాధించారని గుర్తు చేశారు. రెండో కారణం వారి అపారమైన అభిమాన బలం అని పేర్కొన్నారు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్, రోహిత్ లేదా కోహ్లీని జట్టు నుంచి తప్పిస్తే అభిమానుల నుంచి తీవ్ర స్పందన వస్తుందని చెప్పారు. అదే పరిస్థితి బౌలర్ల విషయంలో ఉండదని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగిన మూడో వన్డేలో రోహిత్ శర్మ 110 బంతుల్లో 138 పరుగులు చేసి తన ఫామ్‌పై వచ్చిన విమర్శలకు బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు. దీంతో ఆయన రిటైర్మెంట్ ఊహాగానాలకు కూడా తాత్కాలికంగా తెరపడింది.

# బీసీసీఐ కొత్త నిబంధనలు



- దేశవాళీ క్రికెట్‌లో కీలక మార్పులు
- బౌలర్లకు కఠిన శిక్షలు
- కావాలని నోబాల్ వేస్తే అంతే సంగతులు

2026-27 దేశవాళీ క్రికెట్ సీజన్‌కు ముందు బీసీసీఐ కీలక నిబంధనల్లో మార్పులు చేసింది. ఉద్దేశపూర్వకంగా ఫ్రంట్‌ఫుట్ నోబాల్ లేదా నాన్‌ల్యాండింగ్ డెలివరీ వేస్తే ఆ బౌలర్‌ను ఇకపై కేవలం ఇన్నింగ్స్‌కే కాకుండా మొత్తం మ్యాచ్ నుంచి సస్పెండ్ చేయనున్నారు. ఈ నిర్ణయాన్ని మైదానంలోని అంపైర్లే తీసుకుంటారు. మేరీలెబోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) సూచనల మేరకు ఈ మార్పులను బీసీసీఐ అన్ని రాష్ట్ర సంఘాలకు పంపించింది. ఇవే కాకుండా మరికొన్ని కీలక మార్పులు అమల్లోకి రానున్నాయి. రోజు ఆట చివరి ఓవర్‌లో వికెట్ పడినా ఆ ఓవర్ పూర్తయ్యే వరకు ఆట కొనసాగుతుంది. చివరి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయడం లేదా ఫోర్‌ఫిట్ చేయడం ఇకపై అనుమతించరు. వన్డే మ్యాచ్‌లలో డ్రింక్స్ విరామ సమయంలో హెడ్ కోచ్ మైదానంలోకి వెళ్లేందుకు అనుమతి ఉంటుంది. అలాగే వికెట్‌కీపర్ గ్లౌజులు బంతి విడుదల చేసే క్షణంలో మాత్రమే స్టంప్స్ వెనుక ఉండాల్సి ఉంటుంది. వచ్చే నెలలో ప్రారంభమయ్యే దులీప్ ట్రోఫీ నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి.



## స్టోక్స్ రీఎంట్రీ అదిరింది

### సెంచరీతో దర్హామ్‌కు విజయం

టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత తొలి పోటీ మ్యాచ్ ఆడిన ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. వన్డే కప్‌లో దర్హామ్ తరపున బరిలోకి దిగిన స్టోక్స్, తీవ్రమైన కండరాల నొప్పులతో ఇబ్బంది పడుతున్నప్పటికీ అజేయంగా 108 పరుగులు చేసి తన జట్టుకు ఐదు వికెట్ల విజయాన్ని అందించాడు. డెర్బీషైర్ నిర్దేశించిన 257 పరుగుల లక్ష్యాన్ని దర్హామ్ విజయవంతంగా ఛేదించింది. దాదాపు 12 ఏళ్ల తర్వాత దర్హామ్ తరపున లిస్ట్‌ఏ మ్యాచ్ ఆడిన స్టోక్స్, బ్యాటింగ్‌లో తన పోరాట పటిమను మరోసారి చాటాడు. జట్టును విజయతీరాలకు చేర్చాడు. టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత కూడా తనలోని పోరాట స్ఫూర్తి ఏమాత్రం తగ్గలేదని ఈ ఇన్నింగ్స్‌తో నిరూపించాడు.

# ఓడినా హీరోలే



- మెస్సీ జట్టుకు ఘన స్వాగతం
- వరల్డ్‌కప్ ఓటమికి మించి ప్రేమ
- అర్జెంటీనా జట్టుకు అభిమానుల ఘన స్వాగతం

ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్లో స్పెయిన్ చేతిలో అదనపు సమయంలో ఓడి టైటిల్‌ను నిలబెట్టుకోలేకపోయిన అర్జెంటీనా జట్టుకు స్వదేశంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. బ్యూనస్ ఐరెస్ సమీపంలోని ఎజైజా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న జట్టుకు రెడ్ కార్పెట్, మిలిటరీ బ్యాండ్‌తో సత్కారం చేశారు. వేలాది మంది అభిమానులు అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యాలయం వద్దకు చేరుకుని తమ జట్టుకు సంఘీభావం ప్రకటించారు. నీలంతెలుపు జెండాలు, గొడుగులు, మెస్సీ నంబర్ 10 జెర్సీలతో అభిమానులు సందడి చేశారు. అయితే కెప్టెన్ లియోనెల్ మెస్సీ జట్టుతో కలిసి స్వదేశానికి రాలేదు. మేజర్ లీగ్ సాకర్ సీజన్ నేపథ్యంలో విశ్రాంతి కోసం అమెరికాలోనే ఉండిపోయినట్లు తొలుత సమాచారం వచ్చినా, అనంతరం ఆయన ప్రైవేట్ విమానంలో అర్జెంటీనాకు చేరుకున్నట్లు స్థానిక మీడియా తెలిపింది. కోచ్ లియోనెల్ స్కలోనీతో పాటు పలువురు ఆటగాళ్లు ఓపెన్ టాప్ బస్సులో అభిమానులకు అభివాదం చేస్తూ శిక్షణ కేంద్రానికి చేరుకోగా, అభిమానులు జట్టు పోరాట స్ఫూర్తిని ప్రశంసిస్తూ ఘనంగా స్వాగతించారు.



## రామ్‌చరణ్‌తో సుకుమార్ మూవీ

# హీరోయిన్‌గా రష్మిక అంటూ ప్రచారం

క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం సినిమా స్క్రిప్ట్ పూర్తిగా సిద్ధమైనట్లు తెలుస్తుండగా, ఇప్పుడు హీరోయిన్ ఎంపిక టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే సుకుమార్ కెరీర్‌ను పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన విషయం కనిపిస్తుంది. 'ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమాలో కొత్త హీరోయిన్‌కే అవకాశం ఇచ్చారు. ఒకసారి నటించిన కథానాయికను వెంటనే మరో సినిమాలో రిపీట్ చేయలేదు. ఇదే ఆయనకు సెంటిమెంట్‌గా మారింది. అయితే ఈసారి రామ్ చరణ్ సినిమా కోసం ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం పలువురు నటీమణుల పేర్లు పరిశీలించినప్పటికీ, రష్మిక మందన్న పేరు ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దర్శకుడు సుకుమార్‌తో 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల్లో రష్మిక సక్సెస్‌ఫుల్‌గా పనిచేయడంతో, మరోసారి ఆమెనే ఎంపిక చేయాలనే అభిప్రాయం టీమ్‌లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. రామ్ చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకు ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఈ ఫ్రెష్ పెయిర్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం భావిస్తోందట. అంతేకాకుండా ప్రస్తుతం రష్మిక పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలతో దూసుకుపోతుండటం కూడా నిర్మాతలకు అదనపు బలంగా మారింది. ఆమె క్రేజ్ సినిమాకు అన్ని భాషల్లో మంచి బిజినెస్‌కు దోహదపడుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒకవేళ రష్మికనే హీరోయిన్‌గా ఖరారు చేస్తే, సుకుమార్ తన కెరీర్‌లో తొలిసారి ఒకే హీరోయిన్‌ను వరుసగా రెండు చిత్రాల్లో తీసుకున్న దర్శకుడిగా నిలుస్తారు. అయితే ప్రస్తుతం ఇవన్నీ ప్రచారంలో ఉన్న వార్తలే. చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే హీరోయిన్ ఎంపికపై పూర్తి స్పష్టత రానుంది.

# పంద్రాగస్ట్ పోటీలో సూర్య, నయనతార


తమిళ సినీ పరిశ్రమలో బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోరు జరగనుంది. గతంలో 'గజిని', 'ఆధవన', 'మాస్సు ఎంగిర మసిలామణి' వంటి చిత్రాల్లో కలిసి నటించిన స్టార్ హీరో సూర్య, లేడీ సూపర్ స్టార్ నయనతార ఇప్పుడు ఒకరికి ఒకరు బాక్సాఫీస్ ప్రత్యర్థులుగా మారబోతున్నారు. సూర్య హీరోగా తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ సన్స్' మరియు నయనతార ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'హాయ్ ' చిత్రాలు రెండూ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్నాయి. దీంతో స్వాతంత్య్ర దినోత్సవ సెలవులను లక్ష్యంగా చేసుకుని ఈ రెండు సినిమాలు నేరుగా పోటీ పడనున్నాయి. మొదట 'విశ్వనాథ్ సన్స్' చిత్రాన్ని ఆగస్టు 14న విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అనంతరం నయనతార నటించిన 'హాయ' మూవీ మేకర్స్ కూడా అదే తేదీని రిలీజ్ డేట్‌గా ప్రకటించడంతో బాక్సాఫీస్ రేసు మరింత ఆసక్తికరంగా మారింది. 'హాయ' చిత్రానికి లోకేష్ కనగరాజ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన విష్ణు ఏడవన్ దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కవిన్ హీరోగా నటిస్తుండగా, కె. భాగ్యరాజ్, రాధికా శరత్‌కుమార్, ప్రభు, వీటీవీ గణెశిష్, సత్యన్, అమృత శ్రీనివాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని రౌడీ పిక్చర్స్, 7 స్క్రీన్ స్టూడియో, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మరోవైపు 'విశ్వనాథ్ / సన్స్' చిత్రంలో సూర్యకు జోడీగా మమితా బైజు నటిస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలతో కూడిన హృద్యమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఒకవైపు ఫ్యామిలీ డ్రామాతో సూర్య, మరోవైపు రొమాంటిక్ కామెడీతో నయనతార ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ పోటీ ఎలా ఉండబోతుందనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది. స్వాతంత్ర్య దినోత్సవ వీకెండ్‌లో తమిళ సినీ పరిశ్రమలో ఈ క్లాష్ హాట్ టాపిక్‌గా మారింది.






## టాక్సిస్ నుంచి మనసాగదే..పాట విడుదల

యశ్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'టాక్సిక' గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 26న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. చిత్ర ప్రచారంలో భాగంగా 'మనసాగదే.. ' అంటూ సాగే పాటను చిత్ర బృందం తాజాగా విడుదల చేసింది. తనిష్ బాగ్చీ, అర్లాన్ నిజామి, ఫహీమ్ అబ్దుల్లా స్వరాలు సమకూర్చిన ఈ పాటకు రామ జోగయ్యశాస్త్రీ సాహిత్యం అందించారు. సిద్దార్థ్ బస్రూర్ ఆలపించారు. యశ్‌తో (జజీబర) పాటు, నయనతార, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్‌లు ఈ మూవీలో నటిస్తున్నారు ఓ సరికొత్త యాక్షన్ డ్రామాగా గీతూ మోహన్ దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు అర్థమవుతోంది.



## షూటింగ్‌లో గాయపడ్డ బాలయ్య

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం గోపిచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తుండగా, ఈ చిత్ర షూటింగ్ తాజాగా కాకినాడ పోర్ట్ ప్రాంగణంలో జరుగుతుంది. అయితే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం కాకినాడ పోర్ట్ పరిసరాలలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా, ఆయన అనుకోకుండా కాలు జారి కిందపడిపోయారు. దాంతో ఆయన మోకాలిక స్వల్ప గాయం అయింది. వెంటనే చిత్ర బృందం షూటింగ్ ఆపేసి బాలయ్యని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన వైద్య బృందం ఇతర పరీక్షలు కూడా నిర్వహించారు. స్వల్ప గాయమే అయిందని, కంగారు పడాల్సిన పనిలేదని వైద్యులు స్పష్టం చేశారు. అయితే కొన్ని రోజుల పాటు బాలయ్య విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్టు సమాచారం. ఇక సినిమాల విషయానికి వస్తే.. గోపిచంద్ మలినేనితో పాటు కొరటాల దర్శకత్వంలోను బాలయ్య ఓ చిత్రం చేస్తున్నాడు. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని యువసుధ ఆర్ట్స్, ఎసఎల్‌వీ సినిమాస్ సంస్థలు భారీ బ్జడెట్ తో నిర్మిస్తున్నాయి. బాలకృష్ణ ఈ సినిమాలో గత చిత్రాలకు భిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని, మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో కూడిన మాస్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కుతుందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాది సమ్మర్‌లో సినిమాను విడుదల చేయాలనే లక్ష్యంతో మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.



This newspaper is Owned and Published by KANTIPUDI RAVENDRA from H. NO. 319, 2ND FLOOR, BHAGATHSINGH NAGAR, PHASE 1, SARDAR PATEL NAGAR, NEAR SRADHA SCHOOL, VENKATESWARA SWAMY TEMPLE KPHB, KUKATPALLY, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500072. Editor: KANTIPUDI RAVENDRA, Printed by BANDLA SAIBABU from PLOT NO. A-22/1, ROAD NO. 14, INDUSTRIAL PARK, NACHARAM, HYDERABAD, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500076. PRGI REGD No.: TGTEL/26/A4986. Phone: 9392666319. Email ID: prabhathakiranam@gmail.com.
Corporate Office: HIG 79, VNR RESIDANCY ,VENKATARAMANA COLONY, KUKATPALLY ,HYDERABAD, 500085